# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 01- మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 291 | పేజీలు 08 | వెల : 6/-


# మోడీ తెలంగాణకిచ్చింది గాడిదగుడ్డే

## బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం

- బీజేపీ మళ్లీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దు ప్రజలంతా అప్రమత్తంగా ఉడాలే..ఆలోచన చేయాలే..
- సెమీఫైనల్‌లో కేసీఆర్‌ను చిత్తుగా ఓడించాం
- ఫైనల్స్‌లో మోడీని గుజరాత్‌కు, బీజేపోళ్లను సూరత్‌కు పంపాలే..
- బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందానికి కేసీఆర్ వ్యాఖ్యలే నిదర్శనం
- ఇది గమనించే కాంగ్రెస్‌కు కమ్యూనిస్టుల మద్దతు
- జమ్మికుంట, రేగొండ బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'పదేండ్లలో మోడీ తెలంగాణకు ఇచ్చింది గాడిదగుడ్డే.. బీజేపీ మళ్లీ గెలిస్తే దేశానికే ప్రమాదకరం.. రిజర్వేషన్లను ఎత్తేస్తారు.. 400 సీట్లలో గెలిపిస్తే రాజ్యాంగాన్నే మారుస్తామని చెబుతున్నారు.. సెమీ ఫైనల్లో కేసీఆర్‌ను ఓడించాం.. ఫైనల్లో గుజరాత్ గులాములను ఓడిస్తాం.. మోడీని గుజరాత్‌కు, బీజేపోళ్లను సూరత్‌కు పంపాలి.. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి బప్పందం జరిగిందనేందుకు ఇటీవల కేసీఆర్ చేసిన వ్యాఖ్యలే నిదర్శనం.. బీఆర్ఎస్ ఎప్పటికైనా బీజేపీతో పోతుందని గమనించే బీజేపీని ఓడించేందుకు, దేశాన్ని రక్షించేందుకు కమ్యూనిస్టులు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారు..” అని తెలంగాణ ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం కరీంనగర్, వరంగల్, చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గాల్లోని జమ్మికుంట, రేగొండ, బాలాపూర్, బడంగ్‌పేట, ఆర్కేపురం, సరూర్‌నగర్ సభల్లో మాట్లాడారు. ”నన్ను అరెస్టు చేసిన కేసీఆర్‌ను ఓ మూలకు పండబెట్టా. కారును తూకం వేయాల్సిందే. కారు షెడ్డుకు పోయింది.. అందుకే కేసీఆర్ బస్సు యాత్ర చేస్తుండు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయి. పార్లమెంట్ ఎన్నికల్లో ఒకరి మీద ఒకరు బలహీన అభ్యర్థులను పెట్టుకున్నారు. బీజేపీ ఓడిపోతేనే ప్రజలు గెలుస్తారు' అని అన్నారు. గుండు, అరగుండును గెలిపిస్తే.. ఏం చేశారని జమ్మికుంట సభలో రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండి.. ఆలోచించి దేశం బాగు కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ తెలంగాణ ఏర్పాటునే పార్లమెంటులో అవమానించినా స్పందించని బండి సంజరుకి సిగ్గూశరం లేదని అన్నారు. కర్నాటకకు చెంబు, ఆంధ్రప్రదేశ్‌కు మట్టి, నీళ్లు ఇచ్చినట్టే తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు.

### హిందుత్వాన్ని వ్యాపార వస్తువు చేసిన మోడీ

కేంద్రంలో బీజేపీ తన రాజకీయం కోసం రాముడిని, హిందుత్వాన్ని వ్యాపార వస్తువుగా చేసి ఓట్లు అడుగుతోందని, హిందూధర్మాన్ని అవమాన పరుస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కల్యాణం కాకుండానే రాముడి తలంబ్రాల పేరుతో నెల రోజుల ముందే బీజేపీ వాళ్లు పసుపు కలిపిన బియ్యం ఇంటింటికీ పంచారని గుర్తు చేశారు. ఇది హిందూ సంప్రదాయాలను, శ్రీరాముడిని అవమానించడం కాదా? అని ప్రశ్నించారు. ఐదేండ్లు ఎంపీగా వెలగబెట్టిన కరీంనగర్, నిజామాబాద్ ఎంపీలు చేసింది ఏమీ లేక రాముడి ఫొటోతో ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. హిందుత్వాన్ని రాజకీయ వ్యాపార వస్తువుగా వాడుకుంటున్న మోడీని గద్దెదించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

### బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం

తిక్కలోడు తిర్నాళ్లకు పోయినట్టుగా.. కేసీఆర్ బస్సు యాత్ర సాగుతోందని, కాంగ్రెస్‌కు 40 సీట్లు కూడా రావని, బీజేపీకి 200 సీట్లు వస్తాయని నిన్న ఖమ్మంలో చెప్పిన ఆయన.. వచ్చే సంకీర్ణ ప్రభుత్వంలో నామ నాగేశ్వర్‌ను మంత్రిని చేస్తానని అన్నారన్నారు. ఆ మాటల్లోనే రాబోయే రోజుల్లో బీజేపీకి మద్దతు ఇస్తానని ఒప్పుకున్నారని, అందులో భాగంగానే రాష్ట్రంలో సగం సీట్లలో బీజేపీ గెలుపునకు సహకరిస్తూ కాంగ్రెస్‌ను ఓడించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

### దేశంలో బీజేపీ పాలనను అంతం చేద్దాం

దేశంలో బీజేపీ పాలనను అంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ సభలో రేవంత్ రెడ్డి అన్నారు.

మిగతా 8లో..



## రాజ్యాంగాన్ని కదిలించే శక్తి ఎవరికీ లేదు

### నేను బతికి ఉన్నంతకాలం దళిత ఆదివాసుల కోసం

### బడుగు బలహీన వర్గాల బీసీల రక్షణ కోసం కృషి చేస్తాం

### బీ ఆర్ ఎస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసును నీరుగార్చింది

### కాంగ్రెస్ బిఆర్ఎస్, రెండు అవినీతి పార్టీలు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

నాకు రా జ్యాంగమే ధర్మగ్రంథం. నేను బతికి ఉన్నంత వరకు రాజ్యాంగాన్ని కాపాడుతాను. దళితు లు, ఎస్టీలు, ఓబీసీలకు రిజర్వేషన్లకు అండగా ఉంటా. మతపరమైన ముస్లిం రిజర్వేషన్లను అమలు కానిచ్చే ప్రసక్తి లేదు. కానీ కాంగ్రెస్ వస్తే రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుంద'ని ప్ర ధాని మోడీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచా రంలో భాగంగా మెదక్ జిల్లాలోని జహీరా బాద్ పార్లమెంటు పరిధిలో గల అల్లాదుర్గం లో బిజెపి భారీ బహిరంగ సభను నిర్వహిం చింది. ఈ సభకు ముఖ్య అతిథిగా ప్రధాని మోడీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాం గ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. ముదిరాజ్, లింగాయ త్‌లకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. ముస్లింలకు రిజర్వేషన్ల ద్వారా రాజ్యాంగ వ్యతిరేక మతపర రిజర్వేషన్లకు పూనుకుందన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బంజారా సమాజాన్ని కూడా మోసం చేశాయన్నారు. లింగాయత్‌ల రిజర్వేషన్లకు కాంగ్రెస్ వ్యతిరేకమని ఆరోపించారు. 2004లో కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి ఎపిలో రికార్డ్ స్థాయి ఎంపి సీట్లు వచ్చాయని, అయినా దళితులు, ఒబిసిలకు అన్యాయం చేసిందన్నారు. రాజ్యాంగం అంటే కాంగ్రెస్ పార్టీకి గౌరవం లేదన్నారు. అంబేద్కర్ విషయంలోనూ అవమానకరంగా వ్యవహరిం చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి

మిగతా 8లో..

## టెన్త్‌లో 91.31 శాతం ఉత్తీర్ణత..

### గతేడాది కంటే 4.71 శాతం పెరుగుదల

### బాలికలదే పైచేయి బాలుర కంటే 3.81 శాతం అధికంగా పాస్

### జూన్ 3 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ : ఫలితాలు విడుదలచేసిన విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలను విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన హైదరాబాద్‌లోని ఎస్‌సీఈఆర్టీ ప్రాంగణంలో మంగళవారం విడుదల చేశారు. ఈ ఏడాది 91.31 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది 86.60 శాతం ఉత్తీర్ణత వచ్చింది. రాష్ట్రంలో పదో తరగతి ఫలితాల్లో గతేడాది కంటే ఇప్పుడు 4.71 శాతం ఉత్తీర్ణత పెరగడం గమనార్హం. రెగ్యులర్ విద్యార్థులు 4,94,207 మంది పరీక్షలకు హాజరుకాగా, 4,51,272 (91.31 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. బాలురు 2,48,999 మంది పరీక్షలు రాయగా, 2,22,656 (89.42 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. బాలికలు 2,45,208 మంది పరీక్షలకు హాజరైతే 2,28,616 (93.23 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు కంటే బాలికలు 3.81 శాతం మంది అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 11,606 మంది విద్యార్థులు ప్రయివేటుగా పరీక్షలకు హాజరుకాగా, 5,772 (49.73 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు. ఇందులో 7,583 మంది బాలురు హాజరైతే 3,594 (47.40 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. 4,023 మంది బాలికలు పరీక్ష రాస్తే, 2,178 (54.14 శాతం) మంది పాసయ్యారు. ప్రయివేటు విద్యార్థుల్లోనూ బాలికలే పైచేయి సాధించారు.

## భానుడి ప్రతాపం జనం విలవిల

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



నిండు వేసవి నిప్పులు కురిపిస్తోంది. రాష్ట్రంలో అసాధారణ వాతవరణ పరిస్థితులు నెలకొంటున్నాయి. మాడు పగ లే ఎండలతో జనం విలవిలలాడుతున్నారు. దీనికి తోడు సెగలు చి మ్ము తున్న వడగాల్పులు ప్రాణాంతకంగా మారుతున్నాయి. గత రెండు రో జు లుగా పెరుగుతున్న వడదెబ్బ మృతుల సంఖ్యే అందుకు అద్దం పడు తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ వేసవిలో ఇప్పటి వరకూ వడదెబ్బతో 30మంది ప్రా ణాలు కోల్పోయినట్టు అధికారుల సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. గత రెండు రోజుల్లోనే ఏకంగా 14మంది మృతిచెందినట్టు సమాచారం. రాష్ట్రం లో మంగళవారం నాడు ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఉత్తర తెలంగాణ సెగలు చిమ్ముతోంది. నల్లగొండ జిల్లా మాడుగుల పల్లిలో 46.2డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరికొన్ని జిల్లాల్లో కూడా ఇదే విధమైన ఉష్ణోగ్రతుల నమోదయ్యాయి. జగిత్యాల జిల్లా జైనాలో 46.2 డిగ్రీలు, అల్లీపురల 46.1 డిగ్రీలు నమోదు అయ్యాయి. కరీంనగర్ జిల్లా వీణ వంక, కొత్తగట్టు, జగిత్యాల జిల్లా కొల్వాయ్ కేంద్రాల్లో 46డిగ్రీలు రికార్డయినట్టు తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వెల్లడించింది. రాష్ట్రంలోని దుల్మిట్ట, వెల్గటూరు, నాంపల్లి, తెల్దేవరపలి తదితర అత్యధిక ప్రాంతాల్లో 45నుంచి 46డిగ్రీల ఉష్ణోగ్రతలు చోటు చేసుకున్నాయి.దక్షిణ , నైరుతి దిశల నుంచి కిందిస్థాయిలో గాలులు తెలంగాణ రాష్ట్రంలోకి వీస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా నమోదవుతునాయి. ఉదయం పది గంటల నుంచే ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. వడగాల్పులు సుర్రుమంటున్నాయి. సాయంత్రం వరకూ వీటి తీవ్రత తగ్గటం లేదు. మరోవైపు ఉక్కపోత చెమటతో నిలువునా తడిపేస్తోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య జనం విలవిల లాడిపోతున్నారు. మే నెల మొదటి వారంలో ఉష్ణోగ్రతల తీవ్రతతో పాటు వడగాల్పులు మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

### రాష్ట్రంలో ఎల్లో అలర్ట్ జారీ:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం రానున్న ఐదు రో జుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మే ఒకటిన నిర్మల్ ,నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, ఖమ్మం , నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ ,మెదక్ కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట్

## కొత్త జిల్లాల రద్దుకు కుట్ర

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ -టాక్స్ పేరుతో వసూళ్ళకు పాల్పడుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ కేవలం ఆరోప ణ చేయడం కాదని, దమ్ముంటే ఇడి, ఐటిలను రంగంలోకి దించి విచారణ జరిపించాలని మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు డిమాండ్ చేశారు. బస్సుయాత్రలో భాగంగా మంగళవారం రాత్రి భద్రాద్రి కొత్తగూడెం జి ల్లా కేంద్రంలోని సూపర్ బజార్ సెంటర్లో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆర్ ట్యాక్స్ పే రుతో ఎవరు వసూళ్ళు చేస్తున్నారో విచారణ జరిపించి దోషులను పట్టుకోవాలని, కానీ ఈ ప్రధానికి అది చేత కాదని వ్యాఖ్యానించారు. వీరిద్దరూ (మో డీ, రేవంత్) కలిసి నాటకాలు అడుతున్నారని, కాంగ్రెస్, బిజెపి ఒక్కటేనని ఈ ఇద్దరిలో ఎవరికి ఓ ట్లు వేసినా గోదావరిలో వేసినట్లేనని అన్నారు. ఈ రెండు పార్టీల కథ ఇక ముగిసినట్లేనని వ్యాఖ్యానించారు. మోడీ హయాంలో మత విద్వేషాలను, ఉద్రేకాలను పెంచి ఓట్లను దండుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో ఒక్క మత ఘర్షణ కూడా జరగలేదన్నారు. ప్రధాని పదే పదే ముస్లిం, హిందువుల గురించి మాట్లాడుతూ రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో రంజాన్ పండగ వస్తే తోఫాలను అందించానని, కాంగ్రెస్ హయాంలో అందాయా అని ఆయన సభికులను ఉర్దూ భాషలో ప్రశ్నించి కొంతసేపు ప్రసంగించారు. తమది పూర్తిగా సెక్యులర్ పార్టీ అని అన్నారు.

### కొత్త జిల్లాల రద్దుకు రేవంత్ రెడ్డి కుట్ర

పరిపాలన సౌలభ్యం కోసం తాను ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలను రద్దు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అనాడు చర్ల, వాజేడు, దుమ్ముగూడెం వంటి ఏజెన్సీలోని మండల ప్రజలు ఖమ్మం జిల్లా కేంద్రానికి వెళ్ళాలంటే ఇబ్బందులు పడేవారని, తాను కొత్తగూడెం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేస్తే ఇప్పుడు ఈ జిల్లాను రద్దు చేయడానికి రేవంత్ రెడ్డి పూనుకుంటున్నారని ఆరోపించారు. పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావాలని కొత్తగూడెంలో బ్రహ్మాండమైన కలెక్టర్ కార్యాలయాన్ని నిర్మిస్తే ఇప్పుడు ఇవన్నీ తీసివేయడానికి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. కొత్తగూడెం జిల్లాగా ఉండాలంటే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు నామా నాగేశ్వర్ రావు, మాలోతు కవితను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ దారుణంగా మోసం చేసిందని అన్నారు. రైతుబంధు సాయం పెంపు, కళ్యాణలక్ష్మికి తోడు తులం బంగారం అందరికీ వచ్చిందా అని ఆయన సభకు వచ్చిన ప్రజలను ప్రశ్నించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా మారుమూల గిరిజన ప్రాంతమైన దొంగతొప్పు గ్రామానికి తాగునీటిని అందించానని, గిరిజనులందరికీ త్రీఫేజ్ విద్యుత్‌ను

మిగతా 8లో..

TIMES OF VARTHA (01-05-24)ff_times of varha main (13-2).qxd 5/1/2024 6:31 AM Page 2



## మానవత్వం చాటుకున్న మేముసైతం స్వచ్ఛంద సేవా సంస్థ



### దహన సంస్కారాలకు విరాళం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణం లోని లోని రామన్ కాలనీ కీ చెందిన మామిడాల అమృతమ్మ సోమవారం రాత్రి అనారోగ్యం తో మృతిచెందగా నిరుపేద కుటుంబం కావడం దహన సంస్కారాలను నిర్వహించేందుకు డబ్బులు లేక పోవడంతో స్థానికుల ద్వార సమాచారం తెలుసుకొని మేముసైతం స్వచ్ఛంద సంస్థ సభ్యులు దహన సంస్కారాలు డబ్బులు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు బూబత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ మృతురాలు కటిక నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలు ఇబ్బంది లేకుండా తమవంతుగా దాతల సహకారంతో సేకరించిన 7500 రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందని అన్నారు.

## కాంగ్రెస్ తోనే సింగరేణి అభివృద్ధి

### ఐఎన్టీయూసీకి మారుపేరు జనక్ ప్రసాద్

### జనక్ ప్రసాద్ ను సన్మానించిన

### మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కాంగ్రెస్ తోనే సింగరేణి, సింగరేణి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు తెలిపారు. రాష్ట్ర కనీస వేతనాల బోర్డ్ చైర్మన్ గా ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి, జెబిసిసిఐ వేజ్ బోర్డ్ సభ్యుడు బి జనక్ ప్రసాద్ ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఆయన సతీమణి జిల్లా జెడ్పి చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి తో కలిసి జనక్ ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మాట్లాడుతూ, దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ, ప్రజలకు సుభిక్ష పాలన అందిస్తున్నారని కొనియాడారు. సింగరేణి మరింత అభివృద్ధి పరిచేందుకు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పెద్దపల్లిలో వంశీ గెలుపు తథ్యమని, సింగరేణిలో కాంగ్రెస్ హయాంలోనే సింగరేణిలో మరల నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

జనక్ ప్రసాద్ నేతృత్వంలోని ఐఎన్టీయూసీ నేతలు స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఐఎన్టీయూసీకి మారుపేరు జనక్ ప్రసాద్ అని, ఆయనను రాష్ట్ర కనీస వేతనాల బోర్డ్ చైర్మన్ గా అవకాశం కల్పించడం హర్షనీయమని తెలిపారు. అనంతరం జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, గెలిచిన, ఓడిన కార్మికుల ప్రయోజనాలకు ఐఎన్టీయూసీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టియుసి ఎప్పుడు ముందుంటుందని, కార్మికుల ఎన్నో సమస్యలు పరిష్కరించే చరిత్ర ఐఎన్టీయూసీ కలదని గుర్తు చేశారు. సింగరేణి మనుగడకై నూతన బొగ్గు గనుల ఏర్పాటు అత్యవసరమని, దీంతో పాటు సింగరేణి మరింత లాభాల్లో నడుస్తూ, మరింత మందికి ఉపాధి కల్పించేందుకు సింగరేణి సంస్థ ఇతర పరిశ్రమల ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యత సైతం ఉందని తెలిపారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం తోపాటు సింగరేణి యాజమాన్యం దృష్టికి సైతం ఐఎన్టీయూసీ ఆద్వర్యంలో తీసుకు పోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తామని మరోమారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జాతీయ నాయకులు కాంపెల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, ఐఎన్టీయూసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం నరేష్, మంది తిరుమల రెడ్డి, పుల్లూరి లక్ష్మణ్, మిట్ట సూర్యనారాయణ, గుడ్ల రమేష్, పైడిమల్ల నర్సింగ్, చిర్రకుంట మాజీ సర్పంచ్ ఓడ్నాల కొమురయ్య, నాయకులు గందె రామచందర్, నామని ముత్తయ్య, ఎండి పాషా, కాసర్ల శ్రీనివాస్, ఎండి ఇసాక్,రాయబారపు కిరణ్, పానుగంటి లక్ష్మణ్, ఎండి జావిద్, ఎర్ర రాజు, ముదారపు శేఖర్, ఎద్దు వెంకటాద్రి, మండ భాస్కర్, రాచర్ల రవి, బీరం శ్రీనివాస్, సతీష్ బాబు, పోలు సంపత్, భోగి వెంకటేశ్వర్లు, కలువల లక్ష్మణ్, చిప్పకుర్తి శశి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం

### కాంగ్రెస్ పార్టీ బోయ అనిల్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం రాబోయో భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపిస్తాం అని కాంగ్రెస్ పార్టీ బోయ అనిల్ కుమార్ ఓ ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100వంద, రోజుల్లో ఇచ్చిన 6ఆరు, గ్యారంటీలను నెర వేర్చుమని ఇది ప్రజా పాలన ప్రభుత్వమని,కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శాయశక్తులా పని చేస్తమన్నారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ ని మునుగోడు నియోజకవర్గం నుండి అత్యదిక మెజారిటీ తో గెలిపించుకుంటామని,అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే బడుగు బలహీన వర్గాలు,రైతులు సుబిక్షంగా ఉ ఒటారని,అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించడానికి నాయకులు, కార్య కర్తలు,కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిపక్షంగా ప్రశ్నించేందుకే బిఆర్ఎస్ లో చేరిక



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన, ప్రతిపక్షంగా ప్రశ్నించేందుకే బిఆర్ఎస్ లో చేరడం జరిగిందని ముత్యాల వెంకటేష్(ఎంవి గుణ) స్పష్టం చేశారు. మంగళవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజా గొంతుకగా ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ల సమక్షంలో బిఆర్ఎస్ లో చేరడం జరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో 40వేల మంది నిరుద్యోగులకు ఉ ద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నిరుద్యోగులను మోసం చేశాడని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధిని, సమస్యలను పట్టించుకోకుండా కేవలం తన కొడుకును ఎంపీగా రాజకీయ కార్పొరేటర్ గా నిలిపేందుకే ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నిరంతరం ఆలోచిస్తున్నాడని విమర్శించారు.బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నియోజకవర్గ అభివృద్ధికి మూడు వేల కోట్ల రూపాయలు నిధులు తీసుకురావడం జరిగిందని,దానిని తాము నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామని,ఈ ఐదు నెలల కాలంలో ఎమ్మెల్యే వివేక్ తీసుకువచ్చిన నిధులు ఎన్నో తెలపాలని ప్రశ్నించాడు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను, ఆయన కుటుంబ సభ్యులను కుటుంబ పాలన విమర్శించి, ఆందోళన నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ లో వివేక్ కుటుంబం సాగిస్తుంది కుటుంబ పాలన కాదా అని ప్రశ్నించారు.ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కుటుంబానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు ఓటు వేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం బిఆర్ఎస్ నాయకుడు మద్ది శంకర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా గుణ లాంటి అనేకమంది యువకులు, మేధావులు, ప్రజలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని,బిఆర్ఎస్ లో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని,మరల రాష్ట్రంలో, నియోజకవర్గంలో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం తధ్యమని తెలిపారు.ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు కనకం రవీందర్,పూసల ఓదెలు,వేల్పుల కిరణ్,ఇమ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ప్రజల సంక్షేమం , రాష్ట్ర ప్రగతి ద్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యాదవ సంఘం నేతలు, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి పార్టీ కండువాలు కాపీ, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, జరగనన్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 పైగా ఎంపి స్థానాలు గెలవబోతుందని తెలిపారు. అదే విధంగా పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుండి తన తనయుడు, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశికృష్ణ భారీ మెజార్టీతో విజయం సాధించడం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఎక్కడ ప్రచారం నిర్వహించిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, అదేవిధంగా ఆయా పార్టీల నాయకులు ఆ పార్టీల విధానాలు నచ్చక, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్లో చేరుతున్నారని తెలిపారు.దేశంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం అని తెలిపారు. కేంద్రంలోని బిజెపి మోడీ పాలనలో పారిశ్రామిక రంగం పూర్తిగా దెబ్బతిన్ని, నిరుద్యోగం పెరిగిపోయిందని ఆరోపించారు. ఈశాన్య రాష్ట్రాల్లో బిజెపికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తాము చెప్పినట్టు వినని వారిని చాలామందిని అక్రమంగా అరెస్టు చేసిన సందర్భాలు చూస్తున్నామని, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని సైతం సైతం తొలగిస్తామని బిజెపి నేతలు బాహాటంగా చెబుతుంటే పరిస్థితి ఎక్కడికి వెళ్లిందో అర్థం చేసుకోవాలని కోరారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించాలన్న పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందాలన్న, దేశంలో నిరుద్యోగం నిర్మూలన జరగాలన్న కేవలం కాంగ్రెస్ పార్టీతోని సాధ్యమని స్పష్టం చేశారు. పార్టీలో చేరుతున్న వారందరికీ భవిష్యత్తులో సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు. అనంతరం బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి చేస్తున్న కార్యక్రమాలకు దృష్టిలో పెట్టుకొని, అందరూ కాంగ్రెస్లో చేరుతున్నారని, యాదవ సంఘం ఆధ్వర్యంలో పార్లమెంట్ పరిధిలో గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డ వంశీకృష్ణ మూడు లక్షల పైగా మెజారిటీ గెలవడం ఖాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి సరోజ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణాలో మళ్ళీ కేసీఆర్ హవా మొదలైంది మాజీ మంత్రి




టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

తెలంగాణాలో మళ్ళీ కేసీఆర్ హవా మొదలైందని,కేసీఆర్ వస్తేనే తమకు శ్రీరామ రక్ష అని ప్రజలు నమ్ముతున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. లోక్సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సూర్యాపేట నియోజకవర్గంలో ఇంటింటికి ప్రచారానికి జగదీశ్ రెడ్డి శ్రీకారం చుట్టారు. సూర్యాపేట రూరల్ మండలం సోలిపేట, సూర్యాపేట మున్సిపాలిటీ మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి పలువార్డులలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వెళ్లిన సందర్భంగా హారతులు నివాళులతో మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన జగదీష్ రెడ్డి నాలుగేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ కక్షపూరిత వైఖరి, నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యంతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలే మాకు వివరిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ , బీజేపీ ఇద్దరు తోడు దొంగలే అనీ, వారి సిద్ధాంతాలను రాద్దాంతాలను ప్రజలు గమించారని అన్నారు. కాంగ్రెస్ , బీజేపీ లోపాయకారి ఒప్పందాలు ఒక్కొక్కొటిగా బహిర్గతమైతున్నాయన్న జగదీష్ రెడ్డి,బీజేపీ ముస్లిం రిజర్వేషన్ల రద్దు పేరుతో మొత్తం రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తుందని అరిపించారు.బీజేపీ వ్యాపారస్తులపార్టీ అన్న ఆయన,ప్రజలను మరింత బీద వాళ్ళను చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని విమర్శించారు.ప్రజల్లో సెంటిమెంటు రగిల్చి పబ్బం గడిపేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తుందని అన్నారు.ప్రజలని ఆకలితో ఉంచాలనే దుర్మార్గమైన సిద్ధాంతం కోసం బీజేపీ పని చేస్తుందని మండి పడ్డారు. నోటీసుల డ్రామా తో మోడీతో రేవంత్ లోపాయికారి అవగాహన ఒప్పంద్దం బయటపడిందన్నారు.ఆ ఒప్పందంలో భాగమే రేవంత్ కి నోటీసుల డ్రామాలు అనీ ఆరోపించారు.బీజేపీ కి రేవంత్ తో ఒప్పందం లేకుంటే కవితను అరెస్ట్ చేసినట్లు అరెస్ట్ చేయాలి అని డిమాండ్ చేశారు.మీడియాలో ప్రచారం కోసం , ప్రజలను మోసగించేందుకే రేవంత్ నోటీసుల డ్రామా అన్నారు.కాంగ్రెస్ బీజేపీ ఒక్కటేనని ప్రజలకు అర్థమౌతుందన్నారు. ఆరు రోజుల కేసీఆర్ పర్యటనతో వార్ వన్ సైడే అన్నారు. కేసీఆర్ సభలకు ప్రజలు స్వచ్ఛందంగా పోటెత్తుతున్నారని అన్నారు.మారిన పరిస్థితుల్లో 16 కి 16 బీఆర్ఎస్ కైవసం చేసుకోనున్నాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల తరువాత రాష్ట్ర పరిస్థితుల్లో మార్పు తధ్యం అన్నారు.

## సొంతగూటికి చేరిన సంగి సది



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ సీనియర్ నాయకులు సంగి సది బిఆర్ఎస్ నుండి తిరిగి తన సొంత గూటికి అయినా కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంచిర్యాల పట్టణంలోని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో సది కాంగ్రెస్లో చేరగా, ఆయనకు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పార్టీ కండువా కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, నాయకులు గుడ్ల రమేష్, మహంత్ అర్జున్ కుమార్, మంద తిరుమలరెడ్డి, పాషా, పైడిమల్ల నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చెస్ కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మే 6 నుండి నిర్వహించు వేసవికాలం ఉచిత చదరంగం కోచింగ్ క్యాంప్ ను చెస్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని చెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిరాజ్ ఉర్ రహమాన్, చీఫ్ పాట్రాన్ ఎస్ రవీందర్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య, లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ దామెర్ల సిద్దయ్య లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాష్ట్ర చెస్ అసోసియేషన్ ఆదేశాల మేరకు జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ వారి సౌజన్యంతో జూనియర్, సబ్ జూనియర్, హై స్కూల్ లెవెల్ బాలబాలికలకు ఉచితంగా చదరంగం శిక్షణ కోచింగ్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ లో టోర్నమెంట్ సమయంలో ప్రత్యర్థిని ఏ విధంగా ఓడించాలి, ఓపెనింగ్స్ ఎలా చేయాలి, చెస్ ఆడే సమయంలో తన క్లాక్ ను ఏ విధంగా, తక్కువ సమయంలో ఎక్కువ అడుగులు వేయించాలి తదితర వాటిపై పూర్తిగా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్ష సమయంలో ప్రతిరోజు చెస్ క్లాక్ పైన సుమారు 30 నిమిషాలు బ్లిడ్జ్ (రాపిడ్) చెస్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గ్రామీణ క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో ఆడే విధంగా తయారు చేయడమే శిక్షణ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు మార్చి 5 లోపు తమ ఎంట్రీలను నమోదు చేయాల్సిందిగా సూచించారు. మరిన్ని వివరాలకు లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల పిఈటి కుమార్ సెల్. 9948608598, చెస్ కోచ్ అంబాల కల్పన సెల్. 8978146456 లను సంప్రదించాలన్నారు.

## ప్రధాని మోడీ బహిరంగ సభకు వెళ్లిన బిజెపి నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



నరేంద్ర మోడీ బహిరంగసభకు మండలంలోని పలు గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు కార్యకర్తలు,పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.మెదక్ జిల్లాలో ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా మండల బిజెపి అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో పలు వాహనాల్లో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు ప్రధాని నరేంద్ర మోదీకి అను కూలంగా నినాదాలు చేశారు.పెద్ద మల్లారెడ్డి నుంచి బిజెపి సభకు భారీగాతరలి వెళ్లారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
01-05-2024


# పేద ప్రజలకు అండగా నరేంద్ర మోడీ

**పెద్దపల్లి పార్లమెంట్లో కాంగ్రెస్ కుటుంబ పాలన**
**బిజెపిని గెలిపిస్తే మరింత అభివృద్ధి**
**బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్,**
**జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్**
**నర్వ మాజీ సర్పంచ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో**
**బిజెపిలో భారీ చేరికలు**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మోదీ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తూ,పేద ప్రజల వైద్యం కోసం 5 లక్షల రూపాయల ఆయుష్మాన్ భారత్, రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి, ఉచిత కరోనా టీకాలు ఉచిత రేషన్ బియ్యం తదితర సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు నరేంద్ర మోడీ అండగా నిలిచారని పెద్దపల్లి పార్లమెంటు బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ లు తెలిపారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు, కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై మంగళవారం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం నర్వ గ్రామ మాజీ సర్పంచ్ దూటా రాజ్ కుమార్ అధ్యక్షతన దుబ్బ పల్లి గ్రామంలో నిర్వహించిన సభలో సుమారు వివిధ పార్టీలకు చెందిన సుమారు 1000 మంది బిజెపిలో చేరారు. వీరికి రఘునాథ్, శ్రీనివాస్ లు పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశానికి సుమారు 1500 1500 మంది హాజరయ్యారు ఈ సందర్భంగా రఘునాథ్ శ్రీనివాస్ లు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రజల సంక్షేమం కొరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపారని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ లో వేల కోట్ల రూపాయలతో జాతీయ రహదారులు, 6300 కోట్ల తో రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరించి వందల మందికి ఉపాధి కల్పించారన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ లో కాంగ్రెస్ గెలిస్తే ప్రతిపక్షంలో ఉండి జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేయడం తప్ప వారితో ప్రయోజనం లేదని, పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ కుటుంబ పాలనకు బుద్ధి చెప్పి, బీజేపీ పార్టీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ గ్యారెంటీ పథకాలు అమలు చేస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చి, ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన 6 గ్యారెంటీలో మహిళలకు 2500 రూపాయలు, ఉచిత ఇండ్లు, నిరుద్యోగ భృతి, 2 లక్షల రూపాయలు రుణ మాఫీ, 15 వేల రూపాయల రైతు భరోసా, రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఎక్కడ అని ప్రశ్నించారు. అదే విధంగా పెద్దపల్లి పార్లమెంట్ లో వేరే దళితులే లేనట్టుగా కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ఒకే కుటుంబంలో ఇద్దరికీ ఎమ్మెల్యే సీట్లు ఇప్పుడు అదే కుటుంబానికి ఎంపీ సీటు ఇచ్చి మిగితా దళితులను అవమానించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కుటుంబ పార్టీ అని, కుటుంబ పాలనకు బీజేపీ పూర్తిగా వ్యతిరేకం అని స్పష్టం చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ లో బీజేపీ అభ్యర్థి గెలిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని కేంద్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని, మరొక సారి మోదీ ప్రధాన మంత్రి అవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ లో బీజేపీ అభ్యర్థి గెలిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దుర్గం అశోక్, ఆరుముల్ల పోషం, సుందిళ్ల మల్లేష్, చెన్నూరు సమ్మయ్య, డాక్టర్ రఘునందన్, పోట్టాల నాగరాజు, రామగిరి శ్రీపతి, మేడి రాజశేఖర్, సంతోష్,మొగిలి, చంద్రమౌళి, కుమారస్వామి,తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జనక్ ప్రసాదను సన్మానించిన పానుగంటి లక్ష్మణ్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు తన నివాసంలో మంగళవారం ఐఎన్టీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, జె బి సిసిఐ వేజ్ బోర్డు కమిటీ సభ్యుడు, రాష్ట్ర కనీస వేతనాల బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ నిర్వహించిన సన్మాన కార్య క్రమంలో సింగరేణి ఏరియా రెస్క్యూ టీం తరపున కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి లక్ష్మణ్ జనక్ ప్రసాద్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరు తొర్రూరు గ్రామాల కాలనీలకు చెందిన ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గత పాలకుల ఏకపక్ష నిర్ణయాలతో తెలంగాణ అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. కెసిఆర్ కుటుంబ పాలనపై విరక్తి చెందిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీతో పట్టం కట్టారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రామిరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కూర్మ మంగమ్మ, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ కాలనీల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## దొంగతనాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ, గ్రామాల ప్రజలు వేసవి కాలం దొంగతనాలు జరగకుండా, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మందమర్రి సీఐ కె శశిధర్ రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం శ్రేయస్కారమని సూచించారు. అదేవిధంగా కొత్త వారి కదిలికలు ఉంటే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మందమర్రి సర్కిల్ పరిధిలో వేసవిలో చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలు అప్రమత్తం చేస్తున్నమని తెలిపారు. పగలు, రాత్రి వేళల్లో వీధుల్లో గస్తి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజల సైతం తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు సెలవులు కావడంతో ప్రజలు వేసవికాలంలో తీర్థయాత్రలు, విహారయాత్రలకు వెళ్తుంటారని దీనిని అదునుగా భావించి, దొంగలు చేతివటం ప్రదర్శిస్తారని, ఊర్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉంటూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సర్కిల్ పరిధిలో నేను సైతం కమ్యూనిటీ అనే కార్యక్రమం ద్వారా ప్రజలు, దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సీసీ కెమెరాలు ద్వారా ఎన్నో సంచలనాత్మక కేసులు సాధించామన్నారు. రాత్రి సమయంలో ఆరు బయట పడుకోవడం శ్రేయస్కరం కాదని, వీలైనంతవరకు ఇంట్లోనే పడుకోవాలని, ఇంటి ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, పెంపుడు కుక్కలు పెంచుకోవడం ఉత్తమం అని సూచించారు. మేడపైన నిద్రించేవారు ఒంటిపై నగలు ధరించరాదన్నారు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని సూచించారు. గ్రామాలకు వెళ్లేవారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని, విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక వ్యవస్థకు ఎవ్వరికి చెప్పకూడదని తెలిపారు. ఇంటి తాళం చెవిని ఇంటి పరిసర పెట్టకూడదని, అనుమానస్పద వ్యక్తులను ఇంట్లోకి రానివ్వకూడదని సూచించారు. అపరిచితుల వ్యక్తులకు ఇంటిని అద్దెకు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే ఆరా తీయడం, వారి ఫోన్ నెంబర్లు, వివరాలు సేకరించాలని సూచించారు. కాలనీ వాళు కమిటీలు వేసుకొని, వాచ్మెన్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ సమూహ సదస్సు పై ఫాసిస్టు మూకలు జరిపిన దాడిని ఖండిద్దాం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సమూహ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆదివారం జరిగిన 'లౌకిక విలువలు - సాహిత్యం' అనే సదస్సులో చొరబడి ఫాసిస్టు మూక అల్లరి సృష్టించడాన్ని ప్రముఖ కవులు డాక్టర్ పసునూరి రవీందర్, మెర్సీ మార్గరెట్, నరేష్కుమార్ సూఫీ, అన్వర్, భూపతి వెంక టేశ్వర్లు, బిళ్ళ మహేందర్ తదితరుల మీద దాడి చేసి గాయపర్చడాన్ని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తీవ్రంగా ఖండిస్తున్నది. డిచ్పల్లి మండల కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ మాట్లాడుతూ.., దేశంలో లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలనే లక్ష్యంతో, రాజ్యాంగ స్ఫూర్తితో సాహిత్య సదస్సు జరుపుతుంటే ఫాసిస్టు మూక దాడికి పాల్పడటం అత్యంత దారుణం అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా భావ ప్రకటనా స్వేచ్ఛ మీద దాడి చేయడమే అని భావిస్తున్నమన్నారు. ప్రగతిశీల, ప్రజాస్వామిక, విప్లవ ఉద్యమాలకు కేంద్రమైన వరంగల్ గడ్డమీద ఎబీవీపి, ఆరెస్సెస్, సంఘ్ పరివార్ గూండాల దాడి ప్రజాస్వామ్యానికి పొంచి వున్న ప్రమాదాన్ని స్పష్టం అవుతోందన్నారు. మతం మత్తులో సంఘ్ పరివార్ శక్తులు ప్రజాస్వామ్యం పై చేసిన దాడిని నిరసిస్తూ ఘటనకు కారకులైన వారిని అరెస్టుచేసి, కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. దేశంలో పేట్రెగిపోతున్న ఫాసిస్టు శక్తులను, తిరోగమనవాదులను ఈ పార్లమెంటు ఎన్నికలలో ఓడించాలని, లౌకిక ప్రజాస్వామిక విలువలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. నరేందర్, డాక్టర్ కర్క గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్. అనిల్ కుమార్, జిల్లా కోశాధికారి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి నోట మోడీ మాట

**అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ గుప్తా**
**ఇందూర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో**
**దూసుకుపోతున్న కమలనాథులు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా నిజామాబాద్ నగరంలోని 23వ డివిజన్ కార్పొరేటర్ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా స్థానిక బిజెపి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఇందులో భాగంగా నగరం లోని పద్మనగర్, హనుమాన్ నగర్, యాదగిరి బాగ్ కాలనీలలో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ధన్పాల్ మాట్లాడుతు నగరంలో ఏ ఇంటికి వెళ్లినా, ఎవరిని కదిలించినా ఒకటే మాట మోదీ అని వినపడుతుందని, ప్రచారానికి వెళ్తుంటే ప్రజలంతా మేము ఉన్నాం అంటూ స్వాగతం పలుకుతున్నారని, ఈ దేశం సురక్షితంగా, ఉండాలన్న ఆర్థికంగా పటిష్టం కావాలన్నా, భారతదేశం విశ్వగురువుగా నిలబడాలన్నా మరోసారి మోదీ అధికారంలోకి రావాలని ప్రజలందరు విశ్వసిస్తున్నారని ఆయన అన్నారు. బిజెపి ఏదైనా సంకల్పం తీసుకుంది దానికి మోదీ గ్యారంటీ ఉంది అంటే ఖచ్చితంగా నెరవేర్చి తీరుతుంది, మోదీ గ్యారంటీని ఈ రోజు ప్రపంచం మొత్తం నమ్ముతుందన్నారు. బిజెపి సంకల్ప పత్రం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం తీసుకురావడం జరిగిందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, అవస్ లాంటి అనేక పథకాలు అర్హులైన పేదలకు నేరుగా అందించాలనే లక్ష్యంతో బిజెపి పని చెందుతుందన్నారు. బిజెపి ఎన్నో విప్లవత్మక విజయాలు సాధించినా ఇంకా మనం సాధించవలసినవి ఉన్నాయని అవి కేవలం బిజెపితోనే సాధ్యం అని, తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో అధికాస్థానాలు గెలుచుకొని తీరుతుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో హరీష్ రెడ్డి, ధర్మేందర్, కులాచారి సంతోష్, కైరిమ్ కొండ మురళి, అశోక్, శంకర్, సతీష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు బిజెపి నాయకుల ఎన్నికల ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం మోస్రా మండలంలో చింతకుంట గ్రామ ఉపాధి హామీ కూలీలతో.. జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ మద్దతుగా మంగళవారం ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గార్గే , మోస్రా మండల దళిత మోర్చ అధ్యక్షుడు నారాయణ ,,మోస్రా మండల ఉపాధ్యక్షుడు ఇంద్రాసేనరెడ్డి , లింభా రెడ్డి , వర్ని మండల కోఆర్డినేటర్ పబ్బ శేఖర్ ,బిజెపి సీనియర్ నాయకులు డాకయ్య , ముత్యాల సాయిబాబా , చీకట్ల రాజు , తదితరులు, పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో ఉచితంగా పండ్ల పంపిణీ..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డికుమారుడు యంగ్ డైనమిక్ లీడర్ ఏనుగు నిఖిల్ రెడ్డి జన్మదిన సందర్భంగా చింతకుంట వృద్ధాశ్రమంలో మంగళ వారం ఉచితంగా పండ్ల పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జాకోర సొసైటీ చైర్మన్ బర్ధవత్ దశరథ్ దంపతులు ఎస్ ఎన్ పురం టౌన్ ప్రధాన కార్యదర్శి హర్ష ,ప్రవీణ్ ,మంగల్ చంద్ ,బాన్సువాడ నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్చార్జ్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్, తదితరులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌నీ విడి బీఆర్ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్ రూప్ సింగ్

**పార్టీ లోకి ఆహ్వానించిన జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



డిచ్పల్లి తండా మాజీ సర్పంచ్ రూప్ సింగ్ తో పాటు ఆయన ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో గ్రామస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను, కేసీఆర్ నాయకత్వాన్ని, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో మోహన్ నాయక్, సుమన్, శ్రీను శేనియా గణేష్, శత్రు, గద్దర్ తదితరులు ఉన్నారు.

TIMES OF VARTHA (01-05-24)ff_times of varha main (13-2).qxd 5/1/2024 6:32 AM Page 4



### డిసెంబర్ లోగా ఎన్ఎస్ఎఫ్ ను తిరిగి ప్రారంభిస్తాం

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజాంషుగర్ ఫ్యాక్టరీని దాని ఆస్తులను కేసిఆర్ కుమార్తె కవిత కొనుగోలు చేయడానికి ఫ్యాక్టరీని తెరవకుండా మూసివేశారని,వచ్చే ఏడాది డిసెంబర్ లోగా బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంబిస్తామని కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఎడపల్లి మండల కేంద్రంలో స్తానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగ సంక్షేమాన్ని పూర్తిగా విమర్శించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ,రానున్న ఆగస్టులోగా రైతులకు రెండు లక్షల రుణ మాఫీ, రైతులు పండించిన వరిదాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వబోతున్నరని అన్నారు.ఈరెండు పదకాలు అమలు అయ్యేలా చూసే బాద్యత తనదని జీవన్ రెడ్డి పేర్కోన్నారు. పంటరుణాలు తీసుకున్న రైతులు ఎవరు అప్పు కట్టాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వం బ్యాంకుకు పూచికత్తుగా ఉ ండి ఆగస్టు 15నాటికి 2లక్షలు మాఫీ చేసి, కొత్త రుణాలు ఇప్పిస్తామన్నారు ఖరీఫ్ నాటికి రైతులు చెల్లించాల్సిన పంట రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు అందిస్తామని ఆయన అన్నారు.తాను అన్ని వర్గాలకు అండగా వుంటానని, రాష్ట్ర మంత్రిగా, ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం తనకుందని,అందరికీ అండగా ఉంటానని,ఈసారి తనను ఎంపీగా గెలిపించాలని కోరారు. కేంద్రంలో అధికారంలో వున్న పువ్వు గుర్తు వాల్లకు రైతుల అంటే పట్టింపు లేదని,మోడీ రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పి, అన్ని రకాల ఎరువుల ధరలు పెంచి పెట్టుబడి రెండింతలు చేశారని అయన విమర్శించారు.అప్పుల పాలైన రైతులను రుణ విముక్తులను చేసేందుకు బిజెపికి మనసు రావడం లేదని బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉచిత విద్యుత్తు ఇస్తున్నారా రైతు రుణమాఫీ చేస్తున్నారా అని స్తానిక ఎంపి అరవింద్ ను నిలదీయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్నారా అరవింద్ సమాధానం చెప్పాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఖాయిలపడిన పరిశ్రమలను తెరిచే అవకాశం ఉన్నప్పటికీ చక్కర కర్మాగారం ఎందుకు పునః ప్రారంభించలేదని అరవిందును ప్రశ్నించారు. సిద్దాపూర్ లిప్టును రైతులు కూల్చుతారు...ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే సుధర్శన్ రెడ్డి మాట్లడుతూ... బోధన్ నియోజక వర్గం రైతాంగం నిజాంసాగర్,అలీసాగర్ ఎత్తి పోతల పదకాల పై ఆదార పడి వ్యవసాయం చేస్తున్నారని ఎడపల్లి మండలంలో సగబాగం రైతాంగం అలీసాగర్ లిప్టు నీరు, మిగితా సగ బాగం రైతులు నిజాంసాగర్ కాలువల ద్వారా వచ్చే నీటిపై ఆదార పడి పంటలు పండించు కుంటున్నారని అన్నారు. కాని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కేసిఆర్ కలిసి బోధన్ రైతాంగంకు సాగు నీటికి కొరత సృష్టించడానికి నిజాం సాగర్ కాలువ పై సిద్దాపూర్ లిప్టును నిర్మిస్తున్నారని అన్నారు.ఈలిప్టు తో బోధన్ రైతాంగానికి సాగు నీటి కొరత ఏర్పడితే ఆ లిప్టును ఇక్కడి రైతాంగం కూల్చడానికి సిద్దంగా వుందని అన్నారు.బిఆర్ఎస్ కు ప్రజలు పదేళ్ల పాటు అధికారం ఇస్తే ఆపార్టీ నాయకులు రాష్టాన్ని దోచుకున్నరని అన్నారు.రైతులకు అండగా తానెప్పుడూ అండగా వుంటానని, రైతాంగ మంతా కాంగ్రెస్ పార్టీ వెంట వుండి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీ వన్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్ పర్సన్ రజితాయాదవ్, ఉర్దూ అకాడమీ చైర్మన్ సాహెర్ బిన్ హంధాన్,మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సరెడ్డి, కాంగ్రెస్ పార్టి మండల అద్యక్షుడు పులిశ్రీనివాస్ రావు, పార్టీ నాయకులు బిల్లా రాంమోహన్, శంకర్ నాయుడు,ఎల్లయ్యయాదవ్,ఈ రంటి లింగం, కరుటూరి నారాయణ,బొబ్బిలి శ్రీనివాస్, నీరడిరవికుమార్, రాధ కిషన్ గౌడ్,బలరాం, విజయ్ గౌడ్, ఇర్ఫాన్, నవీన్, పార్టీకార్యకర్తలు, పాల్గొన్నరు.

## విజయవంతంగా ముగిసిన సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అఖిల భారత మహాసభలు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అఖిల భారత మహాసభ (2024) ఇటీవల విజయవంతంగా ముగిసిందని సిపిఐ ( ఎం-ఎల్ ) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ప్రకటించిందని నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.అనంతరం ఆకుల పాపయ్య మాట్లాడుతూ పార్టీలో పని చేస్తున్న 14 రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతినిధులు ఆయా రాష్ట్రాల మహాసభలో ఎన్నుకోబడిన వారు కేంద్ర మహాసభలో పాల్గొన్నారు.పి ఒ ఆర్,ప్రస్తుత పరిస్థితులు,కార్యక్రమం పంథా లను ఏకగ్రీవంగా ఆమోదించుకోవడం జరిగిందని, నూతన ప్రజాసామిక విప్లవాన్ని సాధించటానికి విప్లవ పంథాను పార్టీ మహాసభ ఆమోదించిందని, విప్లవ పంథాను ఎత్తి పట్టిందని,భారత ప్రజల విప్లవ పోరాటాల అనుభవాలను పంథాకు ప్రాథమిక పునాదిగా చేసుకున్నట్లుగా పంథా డాక్యుమెంట్ లో పేర్కొన్నదని అన్నారు.ఈ మహాసభలు కార్మిక వర్గం, రైతాంగం, శ్రమజీవులు అందరికీ అండగా ఉంటూ ప్రజా ఉద్యమాలు చేయడానికి తోడ్పడతాయని,ప్రజా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ముందుంటుందని అన్నారు .ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా నాయకులు వేల్పూర్ భూమయ్య, డివిజన్ నాయకులు శివకుమార్, జెల్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ చెప్పారు. మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. జూన్ నాటికి మండలంలో 43 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి,ఏపిఎం శ్రీనివాస్ , సిసి రాజేశ్వరి, మహిళా సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని గుర్జకుంట గ్రామానికి చెందిన బీ ఆర్ఎస్ నాయకుడు జాగృతి యువజన విభాగం మండల అధ్యక్షుడు మనిష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన మనిష్ రెడ్డి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ అభ్యర్థి సురేష్ షెట్కర్ గారిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఇందూర్ ను ఓల్డ్ సిటీగా మార్చే కుట్ర కాంగ్రెస్ పార్టీది

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



హైదరాబాద్ ఓల్డ్ సిటీ మాదిరిగానే నిజామాబాద్ ను ఓల్డ్ సిటీగా మార్చే విధంగా కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతు ఓటమి భయంతో ఇటలీ కాంగ్రెస్ నాయకులు అధికార బలంతో బోగస్ ఓట్లను సృష్టించి హైదరాబాద్ ఓల్డ్ సిటీ మాదిరిగా ఇందూర్ ను మార్చే కుట్ర జరుగుతుందని, హైదరాబాద్ లో 5 లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని స్వయంగా కాంగ్రెస్ నేత ఫీరోజ్ వ్యాఖ్య చేసినట్లు తెలిపారు. ఇందుర్ అర్బన్ లో కూడా ఓటమి భయంతో కాంగ్రెస్ అధికార బలంతో బూత్ ల వారిగా వందల సంఖ్యలో మైనారిటీల బోగస్ ఓట్లను సృష్టించిందన్నారు. ఉదాహరణకు 8వ డివిజన్ లో నూతనంగా పెరిగిన 280 ఓట్లలో కేవలం 6 హిందువులవి కాగా 274 మైనారిటీవి అడ్రస్ ప్రూఫ్ వెరిఫికేషన్ లేకుండా ఇష్టానుసారంగా దొంగ ఓట్లను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ గెలవాలని చూస్తుందని ఆరోపించారు. ఇందూర్ గడ్డ కాషాయానికి అడ్డా అని, రెండు సార్లు మినిస్టర్ గా సీనియర్ నాయకున్ని ఓడించిన ఘనత ఇందూర్ ప్రజలదని ఆయన గుర్తు చేశారు. ఓల్డ్ సిటీగా మారుస్తాం అనుకుంటే చూస్తూ ఊరుకోము అని హెచ్చరించారు. అధికారులు నిద్రమత్తులో ఉ న్నారని ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుపోతే ఎలక్షన్ కోడ్ అంటూ తప్పించుకుంటున్నారని, అధికారులు చేసే పని ఇదేనా అని ఏద్దేవా చేసారు. కాంగ్రెస్ వందరోజుల్లో అమలుచ్చేస్తానన్న 6 గ్యారంటీలు, 420 హామీల పై ప్రజలు ప్రశ్నిస్తారు, తిరగపడతారు అనే భయంతో రిజర్వేషన్లు, రాజ్యాంగం రద్దు అనే దుష్ప్రచారం బిజెపి పైన చేస్తుందని, బిజెపి ఎన్నడూ రిజర్వేషన్లు రద్దు చేస్తాం అని చెప్పాలే అని, రాజ్యాంగనికి విరుద్ధం అయినా మతపరమైన ముస్లిం రిజర్వేషన్ తొలగిస్తాం అని చెప్పినం అని అన్నారు. ఖచ్చితంగా ముస్లిం రిజర్వేషన్ తొలగించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల రిజర్వేషన్ పెంచుతాం అని స్పష్టత ఇచ్చారు. ఇటలీ కాంగ్రెస్ నాయకులు బడుగు, బలహీన వర్గాల పైన కపట ప్రేమ చూపిస్తున్నారని, ఆనాడు బడుగు బలహీన వర్గాల నాయకులు భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను ఓడగొట్టిందే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులను మైనారిటీలను దొచి పెట్టాలని చూస్తుందని, ఇటలీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ దేశాన్ని పాకిస్థాన్ కో, ఆఫ్ఘనిస్తాన్ కో అమ్మేయడం ఖాయం అంటున్నారు. ఈవీఎం ల టాంపరింగ్ అని రాహుల్ హాస్యాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని, మరి కర్ణాటక తెలంగాణలో టాంపరింగ్ చేసింది ఎవరు అని ప్రశ్నించారు. ప్రజలందరు బిజెపితో ఉన్నారని బిజెపి నాలుగు వందల సీట్లు గెలవడం పక్కా అని, అందులో తెలంగాణ నుంచి 10 సీట్లు పైగ గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, మధు, ఇల్లందుల మమత, ప్రభాకర్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, బీజేపీ నాయకులు బద్దం కిషన్, ఆనంద్, పవన్ ముందడ, శేఖర్, వెంకటరమణ, ముక్తార్ సింగ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ పార్టీ ముమ్మర ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండలములోని పలు గ్రామాలలో, కాంగ్రేస్ పార్టీ జోరుగా ప్రచారం నిర్వహిస్తుంది. మంగళవారం ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యములో, ముత్యం పల్లి, అమ్రాద్, ఒడ్డడ్ పల్లి, మదన్ పల్లి గ్రామాలలో, ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయనమాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో వందరోజుల లోపే నాలుగు గ్యారెంటీలను పూర్తి చేస్తూ, మిగతా రెండు గ్యారెంటీలను కూడా త్వరలోనే పార్లమెంటు ఎలక్షన్ ముగిసిన వెంటనే ఇప్పిస్తామని, ఇదే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తాదని చెబుతూ, ఉచిత కరెంటు ఇచ్చిన మొట్టమొదటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, రైతులకే కాకుండా గృహ అవసరాల కోసం, వినియోగించే,పేద, మధ్య, కుటుంబాలకు కూడా 200 యూనిట్లు వాడుకునే వారికి కరెంటు ఉచితంగా ఇస్తున్నామని, మహిళల కోసం గృహ అవసరాల కోసం వినియోగించ సిలిండర్ ను 500 రూపాయలకే ఇస్తున్నామని, రానున్న రోజులలో ఆర్మూర్ నియోజకవర్గానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3500 ఇండ్లు సాంగ్షన్ చేస్తాడని, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని చెబుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా, పాఠశాలలో విద్యార్థులకు నీటి సదుపాయము, అలాగే పాఠశాల గదిలోని చిన్నచిన్న రిపేర్లకు గాను, అలాగే బాత్రూములకు బడ్జెట్ విడుదల చేసిందని,ప్రభుత్వం వచ్చిన కొన్ని రోజులలోనే హామీలన్నీ కాంగ్రేస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమములో ఈయనతోపాటు మాక్లూర్ మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్,. బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, జిల్లా పంచాయతిరాజ్ అధ్యక్షులు గంగాధర్ గౌడ్. మాక్లూర్ మండల యూత్ అధ్యక్షులు రాజు నాయక్. మాక్లూర్ సొసైటీ అధ్యక్షులు బూరోళ్ల అశోక్.అమ్రాద్ సొసైటీ అధ్యక్షులు, శ్రీనివాస్ గౌడ్,కార్పొరేటర్ 2, రాయి సింగ్,మండల బీసీ సెల్ అధ్యక్షులు,బాస్కర్,మదన్ పల్లి మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు దేగ పోశెట్టి, డ్యానియల్, తదితరులు పాల్గొన్నారు

## రాయికల్ మండలం అల్లీపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బాజిరెడ్డి

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ ఎల్. రమణ, జెడ్పి చైర్మన్ దావా వసంత, మాజీ ఫార్మర్ మినిస్టర్ రాజేశం గౌడ్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమై తమ అమూల్యమైన ఓటు కారు గుర్తుకే వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రాంతానికి సుపరిచితున్నే అని, ఇక్కడి స్థానిక ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల క్షేమం కోరడమే కాకుండా ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడతారు అన్నారు. ఆ ప్రాంతంలో పర్యటించిన బాజిరెడ్డికి అక్కడి ప్రజలు ఘన స్వాగతం పలికారు.

## బాజిరెడ్డి గోవర్ధన్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### ఇంటింటా ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ అర్బన్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని నిజామాబాద్ అర్బన్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆదేశానుసారం ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 17వ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఎంపీ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ నియమించినందున పార్టీ కార్యకర్తలు, ప్రజలు అండగా నిలిచి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రభుత్వంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిన విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మళ్లీ ముఖ్యమంత్రిగా బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ని చూడాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కట్, పంటలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి, ఆయన మంత్రులు ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సిర్ప రాజు, దండు శేఖర్, ఎస్సీ సెల్ నీలగిరి రాజు, ప్యాట సంతోష్, మెతుకు శివకుమార్, కరిపే రాజు, చింతకాయల రాజు, గంగామని, పంచరెడ్డి అనిత, మధుకర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, నరేష్ యాదవ్, భూమేష్, సాదిక్, సాయి, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
01-05-2024


# ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సీ. నాయకులు సూచించారు. మంగళవారం బోధన్ పట్టణంలోని సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ముందుగా ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సీ. బోధన్ నియోజకవర్గ చైర్మన్ గా సాయిలు సుభాష్ కు జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్ జారీ చేసిన నియామక పత్రాన్ని జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ డాక్టర్ గంప హనుమాగౌడ్, మాలేపు నారాయణ, తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ చేతుల మీదుగా నియమాక పత్రాన్ని ఐడి కార్డును అందజేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ గంప హనుమాగౌడ్, తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ మాలెపు నారాయణ లు మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తికి స్వేచ్ఛగా జీవించే హక్కులు ఉన్నాయన్నారు. దేశాభివృద్ధి కావాలంటే సరైన నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. ఓటర్ లిస్టులో మీ పేరు లేకపోయినా ఓటు లేకపోయినా, ఓటు గుర్తింపు కార్డు లేకపోయినా, ఆధార్ కార్డు చూపించి సెక్షన్ 49ఏ క్రింద చాలెంజ్ ఓటు అడిగి వినియోగించువాలన్నారు. ఒకవేళ మీరు వెళ్ళేటప్పటికీ ఓటు వేరే ఎవరైనా వేసినట్లయితే టెండర్ ఓటు 49పి అడిగి ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. సంబంధిత బూతు స్థాయిలో 14 శాతం టెండర్ ఓట్లు పోలైన సంబంధిత బూతు స్థాయిలో మళ్ళీ పోలింగ్ జరపాల్సి ఉంటుందన్నారు. రానున్న 2024 ఎలక్షన్ సమయానికి ఈవిషయం ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, భ్రూణ హత్యలు, అక్రమ రవాణా, వెట్టి చాకిరి, కార్మిక నిర్మూలన, బాలకార్మిక చట్టం, విద్య హక్కు చట్టాల ద్వారా తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సమానమేనని ఎవరి హక్కులకు భంగం వాటిల్లకుండా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. బోధన్ నియోజకవర్గ చైర్మన్ గా నియమించి బాధ్యతలు ఇచ్చినందుకు సోషల్ టెస్ట్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్ కు సాయిలు సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ సేవ చేస్తానని, ఎక్కడైనా హక్కులకు భంగం వాటిల్లితే అక్కడ నేను ముందుంటానని, నాకు అప్పగించినా భాధ్యత కు తగు న్యాయం చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, శ్రావణి, సుశీల, నసీరుద్దీన్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో హాజ్ ట్రైనింగ్ క్యాంప్ ఏర్పాటు

### ముఖ్యఅతిథిగా హాజరైన ముహమ్మద్ అలీ షబ్బీర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈ ఏడాది హజ్‌కు ఉద్దేశించిన హజ్ యాత్రికుల హజ్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ సంక్షేమ సలహాదారుడు మహమ్మద్ అలీ షబీర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరం నిజామాబాద్ నగరంలోని బోధన్ రోడ్ నిజాం ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ శిక్షణా శిబిరం జరిగింది.హజ్ యాత్రికులందరూ ఈ శిక్షణా శిబిరానికి హాజరు అయ్యారు. వీరితోపాటు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా మత గురువులు ముఖ్యమైన లాజిస్టిక్ ఏర్పాట్లు, హజ్ యాత్ర సన్నాహాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. హజ్ యాత్రికులు హజ్ శిక్షణా శిబిరాల్లో పాల్గొని వారి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. హజ్ యాత్రికులు హజ్ శిక్షణా శిబిరంలో పాల్గొన్న వారికి షబ్బీర్ అలీ హజ్ యాత్రికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, మక్కాలో కూడా ఇక్కడి నుంచి వెళ్ళిన వారికి ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు.

## క్రీడాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్స్ అందజేత




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ సిద్దిపేట్ వారి ఆధ్వర్యంలో మగ్గిడి ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాలీబాల్ లు బహుకరించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే క్రీడాకారులకు ఈ విధంగా దాతృత్వంతో ప్రోత్సహించడంతో క్రీడారంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. అదే ఆలోచనతో క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ చేస్తున్న కృషికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల ఇలాంటి సహకారం అందించడం పై మగిడి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మధు, గ్రామ సర్పంచ్, విడిసి సభ్యులు వర్షం వ్యక్తం చేశారు.

## ఫెయిల్ అయిన విద్యార్థుల ఉత్తీర్ణతకు కృషి



### ఇంటర్ ఫలితాల పై డీ ఐ ఈ ఓ సమీక్ష
### ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
### సమీక్ష సమావేశం లో ఇంటర్మీడియేట్ విద్య అధికారి రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

2023-24 విద్యా సంవత్సరానికి ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు తరగతులను నిర్వహించి వారి ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నామని జిల్లా ఇంటర్ విద్యాధికారి టి. రవికుమార్ తెలియజేశారు. ఇంటర్ వార్షిక పరీక్షలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో సాధించిన ఫలితాలపై జిల్లా ఇంటర్ విద్య అధికారి మంగళవారం తన కార్యాలయంలో ప్రిన్సిపాల్ లతో సమీక్ష నిర్వహించారు. సబ్జెక్టుల వారీగా వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రిన్సిపాల్ లను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిర్ణయం మేరకు ఆయా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు సబ్జెక్టుల వారీగా ఫలితాలను సమీక్షించి ఆయా సబ్జెక్టుల లెక్చరర్ల ద్వారా వెంటనే బోధనా తరగతులను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ తరగతులు ఫెయిల్ అయిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి నిర్వహించనున్న సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులందరూ ఈ తరగతులను హాజరుకావాలని అన్నారు. కాగా ఫెయిల్ అయిన విద్యార్థులకు వెంటనే పరీక్ష ఫీజులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయా సబ్జెక్టులలో తరగతులను నిర్వహించేందుకు అధ్యాపకుల సేవలను కచ్చితంగా వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. విషయ పరిజ్ఞానం తక్కువగా ఉన్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని వారు ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కళాశాలలో 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యే విధంగా సప్లిమెంటరీ పరీక్షలకు సంసిద్ధం చేయాలని అన్నారు. సబ్జెక్టుల వారీగా ఉత్తీర్ణత తక్కువ సాధించడానికి గల కారణాలను కూడా జిల్లా ఇంటర్ విద్య అధికారి అడిగి తెలుసుకున్నారు. పేద, బడుగు, మైనారిటీ, బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు చదివే ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రతి ప్రిన్సిపాల్ తరగతులు నిర్వహణ పై ఖచ్చితంగా వ్యవహరించాలని అన్నారు.


## 10/10 జిపీఏ సాధించిన బోధన్ విద్యార్థిని సాత్విక



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పదవ తరగతి ఫలితాలలో బోధన్ పట్టణానికి చెందిన గురుకుల పాఠశాల విద్యార్థిని కె.సాత్విక 10/10 జిపీఏ సాధించింది. కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలంలోని జంగంపల్లిలో గల గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించిన బోధన్ పట్టణంలోని ఉద్మీర్ గల్లీ కి చెందిన కడెకోళ్ల శంకర్ కుమార్తె సాత్విక మంగళవారం విడుదలైన 10వ తరగతి ఫలితాలలో 10/10 జిపీఏ పాయింట్లతో మంచి ఉత్తీర్ణత సాధించింది.

## బారాస పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బారాస పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ కి మద్దతుగా మంగళవారం బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహింపేట, ఇబ్రహింపేట తాండా, దేశాయిపేట గ్రామాలలో ప్రచారం నిర్వహించిన బారాస పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈసందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి ప్రసంగిస్తూ..కేసీఆర్ పాలనలో పది సంవత్సరాలు బంగారం లాగ ఉన్న తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల పాలనలోనే దారి తప్పింది.కాంగ్రెస్ పాలనలో మళ్ళీ పది సంవత్సరాలు వెనుకకు పోయింది.రైతుబంధు రావడం లేదు, కరంటు ప్రాబ్లమ్స్ మొదలయ్యాయి. ధాన్యం కొనుగోలు లేదు.రైతు చనిపోతే ఆదుకోవడానికి కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబీమా పథకాన్ని భవిష్యత్తు లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పరిస్థితి లేదు.తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అయింది, ఇప్పటి వరకు రైతులకు, పేదలకు ఎలాంటి సహాయం అందలేదు.డిసెంబర్ 9న అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఖర్చు ఆర్టీసీ భరిస్తుంది కాబట్టి ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకంతో ప్రభుత్వానికి ఖర్చు లేదు, ఉద్దెర పథకం అన్నమాట. ఆర్టీసీ కి నష్టాలు వస్తున్నాయనే సాకుతో ఎన్నికలు అయిపోగానే ఈ ఉచిత ప్రయాణంను ఎత్తివేస్తారు.కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం కింద లక్షా నూటపదహార్లతో పాటుగా తులం బంగారం ఇస్తామన్నారు, ఇప్పటి వరకు ఇత్తడి కూడా లేదు.కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు పేదలకు ఠంచనుగా పెన్షన్లు వచ్చేవి. రైతుబంధు డబ్బులు సమయానికి రైతుల బ్యాంకు అకౌంట్లలో వేసేవారు. పెళ్ళైన రెండు నెలలోనే కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం లక్షా నూటపదహార్లు అందేవి. 24 గంటల కరంటు ఉండేది, ఏనాడు పంటలు ఎండిపోలేదు.ఈ యాసంగిలో రాష్ట్రంలో ఇరవై లక్షల ఎకరాల పంటలు ఎండిపోయాయి.ఉన్న నీటిని సక్రమంగా వాడుకునే తెలివి లేక పంటలు ఎండబెట్టారు.మన నియోజకవర్గానికి పోచారం శ్రీనివాసరెడ్డి ఉన్నారు కాబట్టి ఇక్కడ ఎకరాం కూడా ఎండిపోకుండా ప్రణాళికబద్ధంగా నీళ్ళను వదిలి కాపాడారు. ప్రభుత్వాన్ని నడపడం కాంగ్రెస్ నాయకులకు చేతకావడం లేదు. ప్రజల జీవితాలలో మన్ను పోస్తున్నారు.బాన్సువాడ నియోజకవర్గంలో పదివేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయి. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారు. బిఆర్ యస్ ప్రభుత్వంలో పోచారం శ్రీనివాసరెడ్డి గారు బాన్సువాడ నియోజకవర్గంలో 11,000 డబుల్ బెడ్ రూం ఇళ్ళను పేదలకు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అయిదు లక్షల ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు, ఒక్కటి కూడా ఇయ్యలేదు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఏనుగు రవీందర్ రెడ్డి ఏ పని చేయలేదు. ఒక్క అభివృద్ధి పనులు జరగలేదు. అందుకే ప్రజలు తిరస్కరించి తరిమారు. ఆయన ఇక్కడకు వచ్చి నీతి పలుకులు పలుకుతున్నాడు.ఏనుగు రవీందర్ రెడ్డి నీ చరిత్ర అంతా నాకు తెలుసు, నేను మొదలుపెడితే నువ్వు బతకలేవు, బాన్సువాడ నియోజకవర్గంలో మొహం చూపించలేవు. శని దాపురించినట్లు బాన్సువాడ కు వచ్చినవు.ఎంతైనా స్వంత మనిషి స్వంత మనిషే పక్కొడు పక్కోడే.బిజేపీ పార్టీ మతం పేరుతో రాజకీయాలు చేస్తుంది. ఎన్నికలు రాగానే రాముడి పేరుతో నాటకాలు ప్రారంభించారు.ప్రతి వ్యక్తి బ్యాంకు అకౌంట్లో పదిహేను లక్షల రూపాయలు వేస్తా, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అని మోడీ అన్నడు. ఏది లేవు. ఉన్న ప్రభుత్వ సంస్థలను ప్రవేటుపరం చేస్తున్నారు.ఏమైనా అడిగితే జై శ్రీరాం అంటారు, మనమందరం కూడా హిందువులమే కదా. నేను హనుమాన్ భక్తుడినే, రాముడు కేవలం బిజెపి పార్టీ నాయకులకే స్వంతమా ?. మొన్న శ్రీరామనవమిని మనమందరం మంచిగా చేసుకున్నాం. కానీ అయోధ్యలో జరగలేదు.వచ్చే హనుమాన్ జయంతి రోజు బాన్సువాడ లో 108 అడుగుల హనుమాన్ విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ చేస్తాం.భారతదేశంలో ఎక్కడా 108 అడుగుల హనుమాన్ విగ్రహం లేదు. దేశంలో మొదటిసారిగా బాన్సువాడ లో నిర్మిస్తాను.పదేళ్ళు ఎంపీ గా పనిచేసి ఇప్పుడు బిజెపి అభ్యర్థిగా ఉన్న బిబి పాటిల్ బాన్సువాడ నియోజకవర్గంలో అభివృద్ధికి నిధులు తేలేదు.అంతకు ముందు అయిదేళ్ళు ఎంపీ గా పనిచేసిన కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ కూడా ఏం పని చేయలేదు.పదిహేను సంవత్సరాలు ఏ పని చేయని వాళ్ళకు మనం ఎందుకు ఓటు వెయ్యాలి.బిఆర్ యస్ పార్టీకి 12 సీట్లు వస్తేనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది. రాష్ట్ర ప్రజలకు న్యాయం చేసేది కేసీఆర్ .గాలి అనీల్ కుమార్ బిసి బిడ్డ. అందరం కలిసి బలహీన వర్గాల బిడ్డను బారీ మెజారిటీతో గెలిపించాలి. అప్పుడే ఈ ప్రాంతంలోని యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయి.అందరం కారు గుర్తుపై ఓటు వేసి పరాశ పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ ని బ్రహ్మండమైన మెజారిటీతో గెలిపించాలి ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, ఎంపిటిసి రమణ, నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గురు వినయ్ కుమార్, వెంకటరామిరెడ్డి, ఎజాజ్, సర్పంచులు నారాయణరెడ్డి, ప్రేమ్ సింగ్, శ్రవణ్ కుమార్, సొసైటీ వైస్ చైర్మన్ అంబర్ సింగ్, తాండా కారోబార్లు, నాయకులు, స్థానిక బారాస ప్రజా ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో పలువురు చేరికలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.సోమవారం ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి పాల్గొన్న కార్యక్రమంలో అనేక మంది బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని బషీర్ ఫారం గ్రామానికి చెందిన మైనారిటీ నాయకుడు ఇర్ఫాన్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈయనతో పాటు జానకంపేట్ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సింగిల్ విండో చైర్మన్ చిక్కెల లక్షణ్, రాజాగౌడ్, సాయాగౌడ్ తో పాటు దాదాపు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఠానాకలాన్ గ్రామానికి చెందిన మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణపతి రెడ్డి, జైతాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ దొమ్మాటి పరుశరాములు,ఎడపల్లి గ్రామానికి చెందిన మాజీ మండల కోఅప్షన్ మెంబర్ జహీర్ ఖాన్ తదితరులు బిఆర్ఎస్ ను వీడి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికి సుదర్శన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు పులిశ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయుడు,విజయ్ కుమార్ గౌడ్, రాధకిషన్ గౌడ్, ఎలయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (01-05-24)ff_times of varha main (13-2).qxd 5/1/2024 6:32 AM Page 6



# నిరుద్యోగం పెంచి విద్యార్థులను మోసం చేసిన మోడీని గద్దె దించాలి



**పిలుపునిచ్చిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి రమేష్, యూనివర్సిటీ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిరుద్యోగ విద్యార్థులను మోసం చేసిన మోడీని గద్దర్గించాలని రాష్ట్ర కార్యదర్శి రమేష్, యూనివర్సిటీ అధ్యక్షుడు కొమిరి శ్రీశైలం పిలుపునిచ్చారు. తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో మొహబ్బత్ కి దుకాణ్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యువ న్యాయ గారంటీలను విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేసి వారిని రిజిస్టర్ చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రమేష్ విద్యార్థులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో కేంద్రంలో పరిపాలన సాగించిన బిజెపి మోడీ ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచిందని, ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులు దులుపుకున్నారని అన్నారు. కనీసం ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహించి వాటి ద్వారా అయినా ఉద్యోగాలు కల్పించాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ బడా బాబులకు దేశాన్ని దోచిపెట్టె ఉద్దేశంతో కేవలం అంబానీ ఆదాన్ని ఇలాంటి కంపెనీలకే అన్ని రాయితీలు కల్పిస్తూ ప్రభుత్వ సంస్థలను వారికి ధారా దత్తం చేసి ప్రైవేట్ రంగాలను కూడా కుదేలు చేశారని ఆయన మండిపడ్డారు. అదే విధంగా యూనివర్సిటీ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం, ఉపాధ్యక్షులు బనోత్ సాగర్ నాయక్, అల్లూర్ రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు లేక దేశంలో నిరుద్యోగిత రేటు తారస్థాయికి చేరుతుందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో నిరుద్యోగులకు ఆకలి కేకలు తప్పవని ఆయన సూచించారు. కాబట్టి చదువుకునే యువత మరియు చదువు పూర్తయి ఉద్యోగ వేటలో ఉన్న విద్యార్థి నిరుద్యోగ మిత్రులు మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కంకణం కట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలుగా మోడీ దేశానికి చేసిందేమీ లేదని కేవలం ప్రజల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టి యువతను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందుతున్నారని ఆయన అన్నారు. యువతలో విద్వేషం నింపి వారిని ఇతర మతాల పైకి ఉసిగొలపడం కాదని, బిజెపికి నిజంగా దేశ యువత పట్ల చిత్తశుద్ధి ఉంటే గత కాంగ్రెస్ ప్రభుత్వంలో లాగా ఐఐటీలు, ఐఐఎంలు, ఎన్ఐటీలు, కేంద్రీయ విశ్వవిద్యాలయా లతోపాటు పరిశోధన సంస్థలు తెరవాలని వాటి ద్వారా మాత్రమే యువతకు విద్యా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. అంతేకానీ మత విద్వేషాలు రెచ్చగొట్టి యువత భవితను నాశనం చేయకూడదని ఆయన అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యువత, నిరుద్యోగులు మద్దతు తెలపాలని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఐదు యువ న్యాయ గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు యువ న్యాయ గ్యారంటీల ప్లకార్డులను విద్యార్థులతో కలిసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్, అశ్విన్, శ్రీను రాథోడ్, నాయకులు మల్లికార్జున్, రాజు, జనార్ధన్, మహేష్, సూర్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బారాస,కాంగ్రెస్ నాయకులు బీజేపీ లో చేరిక



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల మాదపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలకు చెందిన 30 మంది. కార్యకర్తలు నేడు భారతీయ జనత పార్టీలో చేరారు.వీరిని ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డి బీజేపీ కండువా వేసి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మోదీ ఆచరిస్తున్న అభివృద్ధి కారక్రమాలుచూసి,ఆకార్షితులై నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి అరవింద్ గెలుపుకోసం బీజేపీ లో చేరామని అన్నారు.అలాగే కొత్తపల్లి మాజీ సర్పంచ్ఈ సుబ్బారావు ఆయన 50 మంది అనుచరులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నాసారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి .మాక్లూర్ మండల బీజేపీ రామావత్ సురేష్ దళిత మోర్చా మండల అధ్యక్షులు దామ రాజేశ్వర్ అలాగే రవి కృష్ణ సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు


# ఉచిత సమ్మర్ కబడి క్యాంప్...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని మినీ స్టేడియంలో 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఉచిత సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా యువజన క్రీడా అధికారి దామోదర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల బాలబాలికలు ఉదయం 6 గంటల 30 నిమిషాలకు మినీ స్టేడియంలో సీనియర్ కబడ్డీ కోచ్ శివకుమార్ సంప్రదించవలసిందిగా ఆయన తెలిపారు. క్యాంపు నందు బాల బాలికల కోసం తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంపు ఉదయం 6 గంటల నుంచి ఎన్ని గంటల వరకు ఉంటుందని సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు ఉంటుందని తెలిపారు. క్రీడాకారుల కొరకు త్రాగునీటి వసతులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ నగరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ నియోజవర్గం లోని 19వ డివిజన్ కంటేశ్వర్, కుర్మా గల్లి, ఎస్సీ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలోని, విద్యుత్ నగర్ లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా చిరు వ్యాపారులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాదర్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, సీనియర్ నాయకులు భక్తవత్సలం, నరాల రత్నాకర్, జావీద్ అక్రమ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విక్కీ యాదవ్, కౌడపు శరత్, రాజేంద్రప్రసాద్, తిరుపతి, లక్ష్మణ్, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సౌత్ జోన్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ లో వైశాలి కి బెస్ట్ ఆల్ రౌండర్ అవార్డు

**ఛాంపియన్షిప్ కవసం చేసుకున్న రాష్ట్ర బాలికలు, బాలుర జట్టుకు సిల్వర్ మెడల్**


**జట్టు విజయానికి కీలక పాత్ర పోషించిన జిల్లా క్రీడాకారులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



సౌత్ జోన్ జాతీయస్థాయి సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ లో జిల్లాకు చెందిన జే. వైశాలి బెస్ట్ ఆల్ రౌండర్ అవార్డును సొంతం చేసుకుంది. ఇటీవల కర్ణాటక రాష్ట్రం తుంకూర్ లో జరిగిన 3వ జూనియర్ సౌత్ జోన్ జాతీయ ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టు అగ్రస్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించి ఛాంపియన్షిప్ ను సొంతం చేసుకుంది. బాలుర జట్టు ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ తో రన్నరప్ ట్రోఫీని దక్కించుకుంది. జాతీయస్థాయిలో మెడల్ సాధించడంలో జిల్లా క్రీడాకారులు కీలకపాత్ర పోషించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. మెడల్స్ అందుకున్న వారిలో జిల్లా క్రీడాకారులు బాలికల విభాగంలో జె. వైశాలి, జి. సాత్విక, జి శ్రావిక, టి. నేహా శ్రీ (సాంఘిక సంక్షేమ కళాశాల సుద్దపల్లి),ఎస్. సౌమ్య రాణి (సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల తాడువాయి), ఎన్. వైశాలి (సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల ఆర్మూర్), బాలుర విభాగంలో సిద్ధార్థ (సత్యశోధక్ పాఠశాల సిరికొండ), తిరుపతి (సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఉప్పల్వాయి) ఉన్నారు. అంతేకాకుండా బాలికల విభాగంలో జూనియర్ సౌత్ జోన్ బెస్ట్ ఆల్ రౌండర్ ప్లేయర్ గా జే. వైశాలి ప్రత్యేక అవార్డు అందుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కే. శోభన్ బాబు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ విద్యా సంస్థల స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్ రామ లక్ష్మయ్య, నొడల్ ఆఫీసర్ శేషు కుమారి, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, జిల్లా స్కూల్ గేమ్స్ కే. సంగీతరావు, జిల్లా సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి. నీరజ రెడ్డి, సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపల్ వాల్గట్ నరసయ్య, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టి. విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు జైడి రాజ్ కుమార్, జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్. వినోద్, జిల్లా సాఫ్ట్ బాల్ సంఘ సంయుక్త కార్యదర్శులు మర్కంటి సుజాత, చిప్ప నవీన్ సభ్యులు నల్లారి లత, స్వప్న, జోష్ణ, మానస, భాగ్య, జిల్లా కోచ్ లు ఈ నరేష్, వేముల మౌనిక తోపాటు పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు జాతీయస్థాయిలో మెడల్ సాధించిన క్రీడాకారులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# హస్తం గూటికి గులాబీ నేతలు



**నిజామాబాద్ అర్బన్ లో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్**

**కాంగ్రెస్ పేదల పక్షపాతి కాంగ్రెస్ తోనే ప్రజాసంక్షేమం**

**ప్రభుత్వ సలహాదారుడు మొహమ్మద్ అలీ షబ్బీర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ అర్బన్ లో కాంగ్రెస్ పార్టీకి మరో పెద్ద షాప్ తగిలింది. గులాబీ దళం లోని అగ్రనేతలు హస్తం గూటికి చేరారు. ఎన్నికల నేపథ్యంలో పార్టీలలో వలసల జోరు కొనసాగుతోంది. ఇందులో భాగంగా నిజామాబాద్ నగరంలోని ప్రముఖ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పార్టీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమానికి ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరికలు కొనసాగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నిజామాబాదు నగరంలోని బిఆర్ఎస్ పార్టీ 46వ డివిజన్ కార్పొరేటర్ అక్బర్ హుస్సేన్, 10వ డివిజన్ కార్పొరేటర్ కోమల్ లు బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నిజామాబాదు పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలన్న బీజేపీ విధానంపై, బీఆర్ఎస్ వైఖరి ఏమిటో తెలియజేయాలని అన్నారు. ఆ విధానాన్ని కేసీఆర్ వ్యతిరేకిస్తే మోడీకి వ్యతిరేకంగా ఆయన కార్యచరణ ఏంటీ అని అన్నారు. మోడీ పాలనలో దేశం వికసిత భారత్ కాలేదని, ఆర్థిక భారత్ కాదు... ఆకలి భారత్ అని, కొలువుల భారత్ కాదు...నిరుద్యోగ విలపిత భారత్ గా మారిందన్నారు. పదేళ్ల మోడీ పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందన్నారు. గత కాంగ్రెస్ హయాంలో రేషన్ కార్డులు, సరుకులు ఇచ్చినట్లు ఇప్పుడు ఇస్తామన్నారు. అన్ని వర్గాలకు కార్పొరేషన్ల ద్వారా ఉపాధి కోసం నిధులు మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా అమలు చేస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. అరవింద్ పాలనలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. దేశ భద్రత కోసం ఇందిరా గాంధీ చైనా, పాకిస్థాన్ పై యుద్ధం చేసిందని గుర్తు చేశారు. ఇంకా చెప్పాలంటే త్యాగాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకే సొంతం అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే అందరికీ సుపరిపాలన కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, చేతి గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నరాల రత్నాకర్, కార్పొరేటర్ హుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన డిఈఓ దుర్గాప్రసాద్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

2023 %-% 24 విద్యా సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గూపన్ పల్లిలో గల శ్రీ చైతన్య స్కూల్ పదవ తరగతి విద్యార్థులు సత్తా చాటారు.బ్రాంచ్-1 లో మొత్తం 123 విద్యార్థులలో 17 విద్యార్థులు 10/10 జిపిఏ సాధించారు.49 విద్యార్థులు 9 జిపిఏ పైన సాధించగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంలో 10/10 సాధించిన విద్యార్థులందరిని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గా ప్రసాద్ అభినందించారు.శ్రీ చైతన్య విద్యాసంస్థల జనరల్ మేనేజర్ నాగేందర్, చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యా ఆధ్వర్యంలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఈ ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, ఈ ఘన విజయానికి సహకరించి మార్గదర్శనం చూపించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియ జేశారు.ఏ.జి.ఎం జితేందర్, కోఆర్డినేటర్ నరేందర్,ప్రిన్సిపల్ హుస్సేన్,అకాడమిక్ డీన్ ఈశ్వర్,ఐ.పి.ఎల్ ఇంచార్జ్ శివకుమార్,సి ఇంచార్జ్ రాజు వారి తల్లిదండ్రులను అభినందించారు.

TIMES OF VARTHA (01-05-24)ff_times of varha main (13-2).qxd 5/1/2024 6:32 AM Page 7





## మాక్లూర్ మండలములో 99.22 శాతం ఉత్తీర్ణత

### మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలములో 30 ఏప్రిల్ 2024 మంగళవారం విడుదలయిన 10 వ తరగతి పరీక్షల్లో, 99.22% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని మాక్లూర్ ఎం ఈ ఓ రాజా గంగారెడ్డి మంగళవారం తెలిపారు. మండలములోని 14 జిల్లాపరిషత్ పాఠశాలలో, 640 విద్యార్థులు పరీక్ష వ్రాయగా 635 మంది విద్యార్థులు ఉత్తిర్ణత సాదించారని, అందులో 10 పాఠశాలలో 100% ఉత్తిర్ణులయ్యారని ఆయన తెలిపారు. మాక్లూర్ ప్రభుత్వ జిల్లారిషద్ ఉన్నతపాఠశాలలో జె. హర్షిత 9.8 జిపిఎ సాధించిందని అలాగే మానిక్ బండార్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని శ్రీజ 9.8 జి పి ఎ.బ్రిలియంట్ (ప్రయివేట్) పాఠశాల విద్యార్థిని 9.8 మాక్లూర్ ప్రధానోపాధ్యాయులు కంప్లెస్ అధికారి శ్రీహరి తెలిపారు. మండల శ్రీ చంద్ర హైస్కూల్ ప్రవేట్ (చెందిన) 10 మంది విద్యార్థులు, పి శ్రీనిధి,టి సంజన,ఎ.రుత్విక,జి శ్రీనిధి రెడ్డి,ఎస్ సహస్ర రెడ్డి,శ్రీ చైత్ర,డి సజన్ రెడ్డి,పి నవతెజ్ రెడ్డి 10/ 10 జిపి అసాధించారని, ఎం ఈ ఓ. తెలిపారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి మరొకరికి తీవ్ర గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామ సమీపంలోని దర్గా వద్ద సోమవారం రాత్రి 11గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓయువకుడు మృతి చెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు, ఇందుకు సంబందించిన వివరాలు ఇలావున్నాయి... జానకంపేట్ గ్రామానికి చెందిన కార్తీక్ (25)అనే యువకుడు ఇదే గ్రామానికి చెందిన కాజా ఖురేషి అనే మరోయువకుడితో కలిసి ఓవిందుకు హజరై వస్తుండగా జానకంపేట్ దర్గా సమీపంలో ఎదురుగా వస్తున్న ఇన్నోవా వాహనం ఏపి 28ఎఎన్ అనే ఇన్నోవా వాహనం వీరి బైక్ ను ఢీకొట్టింది.దీంతో వాహనం దాటికి కార్తీక్ ఎగిరి చెరువు గట్టున ఉన్న పొదల్లో పడి చనిపోయాడు.ఖురేషి అనే యువకుడికి కాలు విరిగింది. కార్తీక్ ఆచూకి కోసం రాత్రి వెతకగా ఆచూకి లభించలేదు దీంతో మంగళవారం ఉదయం వెతకగా చెరువు గట్టున పొదల్లో మృతదేహం లభ్యమైంది.ఈసంగటనపై బాదితుల కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మైనారిటీ గురుకుల పాఠశాల లో ఎస్ఎస్సి 100 శాతం ఉత్తీర్ణత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారంలో గల మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ కె. కిరణ్ గౌడ్ తెలిపారు. 2023 - 24 విద్యా సంవత్సరానికి గాను తమ పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో అందరూ ఉత్తీర్ణులయ్యారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యను పటిష్టం చేయడంలో భాగంగా విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వ కారణం అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్ది ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని, అందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు.

## బాన్సువాడలో మౌనంగా ఉన్న నాయకులు

### వాహనాలో పెట్టే పాటలతో ఓట్లు పడయి సారు...

### ఎంపీ అభ్యర్థులు స్థానిక నాయకులకు ఆదేశాలు ఇవ్వడం లేదా ...?

### ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న ప్రజల్లో అంతగా కనబడని జోష్....

### ఇవి మా ఎన్నికలు కావు కదా మాకేంటి అన్నట్టు స్థానిక నాయకులు ప్రవర్తిస్తున్నారా...?

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో రెండు మూడు నెలలకు ముందు ప్రచారాలు జోరందుకున్నాయి . నాయకులు ప్రజల్లోనే ఉండేవారు. ఒక్క ఓటు పోకుండా నాయకులు చాలా కష్టపడ్డారు అయితే ఈసారి ఎంపీ ఎన్నికలు కేవలం పది రోజులు మాత్రమే ఉండగా అసలు నాయకులు ప్రజల దగ్గరికి వెళ్లడం లేదని మా ఎన్నికలు కావు కదా అన్నట్టు కొందరు నాయకులు ప్రవర్తిస్తున్నారని కొందరు బాన్సువాడ ప్రజలు తెలుపుతున్నారు. బడా నాయకులతోనే మాటలు చేసుకుంటే ఓట్లు వేసేది ప్రజలని ప్రజల వద్దకు నాయకులు రాకుంటే ప్రజల వద్దకు గడపగడప ప్రచారాలు జరుపకుంటే ఓట్లు ఎలా పడతాయని లాస్ట్ రోజు చక్రం తిప్పుదామని ఆలోచనలో నాయకులు ఉన్నారా అలా ఉంటే అది వారి పెద్ద తప్పు అవుతుందనీ ఇది దేశ భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికలని ప్రజలకు ఇప్పటి నుండే నాయకులు అవగాహన కల్పించే పనులో ఉండాలి,కానీ నాయకులు మాత్రం తమ తమ పనులో నిమగ్నమై ఉన్నారు. మరి ఎంపీ అభ్యర్థులు స్థానిక నాయకులకు ఆదేశాలు ఇవ్వడం లేదా తమే గెలుస్తామనే భ్రమలో ఎంపీ అభ్యర్థులు ఉన్నారా అలా ఉంటే వారి ఓటమిని వారే కొని తెచ్చుకున్నట్టు అవుతుందని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ మొత్తంగా దాదాపు 15 లక్షలకు పైగా ఓట్లు ఉన్నాయని,బాన్సువాడ నియోజకవర్గంలో దాదాపు 2లక్షల ఓట్లు ఉన్నాయని ఒక్క ఓటుతో ఓడిన ఓటమేనని,వాహనలో ప్రచారాలు జరుపుతున్నారు తప్ప ప్రజల వద్దకు ఏ నాయకులు వెళ్లడం లేదని వాహనలో పెట్టే పాటలతో ఓట్లు పడయని,ఓటుకున్న విలువల ప్రజలకు వివరించాలని కొందరు రాజకీయ మేధావులు అభిప్రాయం. ఇప్పటికైనా బాన్సువాడ నియోజకవర్గ నాయకులు నిద్ర లేచి ప్రజల వద్దకు వెళ్లాలని తమ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించే పనుల్లో ఉండాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## 2004లోనే అప్పటి ముఖ్యమంత్రి వైయస్సార్ ఉచిత విద్యుత్తు అందించారు

### సాగునీరు అందించేందుకు గుత్పా ఎత్తిపోతల పథకాన్ని సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు

### రైతుకు రుణమాఫీ చేస్తే సోమరిపోతవుతారని అంబానీ ఆదానికి 16 లక్షల కోట్లు మాఫీ చేసిన ఘనత మోడీది

### రేంజర్ మండల కేంద్ర ఎన్నికల ప్రచారంలో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ లో చేరిన పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

వ్యవసాయ రంగంలో బావులపై ఆధారపడి ఉన్న రైతుల కోసం 2004 సంవత్సరంలోనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్తును అందించారని నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని రెంజల్ మండల కేంద్రంలో ఆయన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్బిన్ హంధాన్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మహిళలు రైతులను ఆత్మీయంగా పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు. రేంజర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. సాగు నీరు అందించేందుకు గుత్పా ఎత్తిపోతల పథకాన్ని సుదర్శన్ రెడ్డి ప్రారంభించారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బావులపై ఆధారపడి సాగు చేసే రైతులకు విద్యుత్ బారం కాకూడదని 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ ప్రారంభించారని గుర్తు చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు 2004 నుంచి 2014 వరకు పదేళ్ల కాలంలో ధాన్యం మద్దతు ధర 450 నుంచి 1350 మూడింతలు పెంచామన్నారు. మోడీ 10 ఏళ్ల పాలన కాలంలో మద్దతు ధర 1350 నుంచి 2200 వరకు మాత్రమే పెరిగిందని అన్నారు. మోడీ రైతులకు రుణమాఫీ చేస్తే సోమరిపోతులు అవుతారంటూ అంబానీ ఆదాని వంటి బడా వ్యాపార వ్యక్తులకు 16 లక్షల కోట్లు మాఫీ చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో 2008 - 09లో రైతులకు ఏక మొత్తంగా లక్ష రూపాయల రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. పంట రుణాలు తీసుకున్న రైతులు ఎవరు అప్పు కట్టాల్సిన అవసరం లేదన్నారు. అదేవిధంగా ప్రభుత్వం బ్యాంకుకు పూచికత్తుగా ఉండి ఆగస్టు 15 నాటికి 2 లక్షలు మాఫీ చేసి, కొత్త రుణాలు ఇప్పిస్తామన్నారు. ఇదిలా ఉండగా ఇదివరకు బీఆర్ఎస్ ఎంపీగా ఉన్న కవిత చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తామని చెప్పి ఉన్నది మూసేశారని విమర్శించారు. ఇకపోతే బిజెపి పార్టీ నుంచి ఎం పీ గా గెలిచిన తర్వాత గ్రామాల్లోని రైతులను కలువని అరవింద్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. కానీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చక్కెర కర్మాగారం వచ్చే ఏడాది డిసెంబర్లోగా పునః ప్రారంభిస్తాం అన్నారు. అదే విధంగా పీ ఎఫ్ ఉన్నా బీడీల పెన్షన్ రాని కార్మికులందరికీ పెన్షన్ అందిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు గల్ఫ్ లో అకాల మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. రైతులకు అండగా ఉండే రైతు బిడ్డను పార్లమెంటులో గళం ఎత్తే అవకాశం కల్పించాలని జీవన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ నగేష్ రెడ్డి, అరికెల నర్సారెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బిజెవైఎం మండలం కార్యవర్గం నియామకం



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాక్లూర్ మండల బీజేవైఎం కార్యవర్గాన్ని, మంగళవారం, భారతీయ జనతా పార్టీ మండలశాఖ అధ్యక్షులు,రామావత్ సురేష్ నాయక్ అద్వర్యంలో మాదాపూర్ గల బీజేపీ పార్టీ కార్యాలయం లో నియమించడం జరిగింది,బీజేవైఎం ఉపాధ్యక్షులు గా ప్రణీత్, కిషోర్, శ్రావణ్, రాజశేఖర్, లు అలాగే కార్యదర్శిగా శేఖర్ గా , బీజేవైఎం మండల అధ్యక్షుడు రాథోడ్ రాజశేఖర్ నియామక పత్రం అందచేశారు,ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ముప్పెడి గంగారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, సంజీవ్,కోశాధికారి రమేష్ నాయక్, అధికార ప్రతినిధి అశోక్ చవాన్, దళిత మార్చ అధ్యక్షులు దామ రాజేశ్వర్, రొడ్డ రాజు, సంతోష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీలోకి కొనసాగుతున్న చేరికల పర్వం

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీ ఎత్తున వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున భారతీయ జనతా పార్టీజిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ కండువా కప్పుకున్నవారిలో తూటికుంట్ల గ్రామము నుండి పాపినేని మోహన్ రావు లక్ష్మీపురం గ్రామము నుండి బయన్నేని నాగేశ్వరావు, పులుసు రవి,గార్లపాడు గ్రామం నుండి సీనియర్ జర్నలిస్టు తాత రామచంద్ర రావు వీరంతా జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో అభ్యర్థి తాండ్ర వినోద రావు సమక్షంలో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు దేశ అభివృద్ధి నరేంద్ర మోడీ తోనే సాధ్యమని నరేంద్ర మోడీ పట్ల ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరరావు మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో షైన్ హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

### విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన కరస్పాండెంట్ సంజీవరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



పదవ తరగతి ఫలితాలలో మండల కేంద్రంలోని షైన్ హై స్కూల్ విద్యార్థులు 100% ఉత్తీర్ణతతో అత్యుత్తమ ఫలితాలను సాధించారు.మండల స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి షైన్ ప్రభంజనం సృష్టించారు.నివేదిత 9.8 గ్రేట్ పాయింట్స్ తో మొదటి స్థానం సాధించగా,జి కావ్య, సిహెచ్ సౌమ్య, బి శ్రీనిధి లు 9.5 గ్రేడ్ పాయింట్లు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరితో పాటు మరి కొంతమంది ఉత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించారు.తమ పాఠశాల నుంచి 9.8 జిపిఏ సాధించిన సిహెచ్ నివేదిత తో పాటు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ యరమల సంజీవ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఉసికల సురేష్ రాజీనామా



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బీఆర్ఎస్ పార్టీ కి మండలంలో షాక్ తగిలింది.పార్టీ మండల కార్యవర్గ సభ్యడిగా ఉన్న పెద్దబీరవల్లి గ్రామానికీ చెందిన ఉసికల సురేష్ మంగళవారము బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి,కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా చేశారు.తన రాజీనామా లేఖను మండల అధ్యక్షుడు చెబ్రోలు మల్లికార్జున రావుకు పంపించినట్లు ఆయన తెలిపారు.

## పదో తరగతి ఫలితాల్లో 9.8 జిపిఏ సాధించిన గుగులోతు.దరహాసిని

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



పదో తరగతి ఫలితాలలో మండల పరిధిలో రావినూతల గ్రామానికి చెందిన గుగులోతు.శారద రామకృష్ణ దంపతులు కుమార్తె గుగులోతు. దరహాసిని 9.8 జిపిఏ సాధించింది. దరహాసిని ఖమ్మం చైతన్య స్కూల్ నందు పదవ తరగతి విద్యను అభ్యసించింది. ఈ సందర్భంగా 9.8 జిపిఎస్ సాధించిన గుగులోతు. దరహాసిని రావినూతల గ్రామస్తులు మాజీ సర్పంచ్ ఎస్.కె వజీర్ అభినందించారు

## పదో తరగతి ఫలితాల్లో 9.7జిపిఏ సాధించిన హర్షిత




టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాలలో మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన దొండపాటి సత్యనారాయణ, స్వరూప దంపతుల కుమార్తె దొండపాటి హర్షిత శ్రీ సాయి 9.7జిపిఏ సాధించింది.ఈ సందర్భంగా 9.7 జిపిఎస్ సాధించిన హర్షిత శ్రీ సాయి కి సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వర రావు, సొసైటీ అధ్యక్షులు మైనేని నారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టి కొండ రామకృష్ణ ,మాజీ సర్పంచ్ ఎస్.కె వజీర్, కొమ్మినేని నాగేశం, పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## తిరుమలగిరి పట్టణం ఆదర్శనగర్ కాలనీలో సూర్యాపేట డిఎస్పీ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్

టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ఆదర్శనగర్ కాలనీలో ఈరోజు సాయంత్రం 6 గంటలకు సూర్యాపేట యస్ పి గారి ఆదేశాల మేరకు అదనపు యస్ పి సూచనలతో సూర్యాపేట డిఎస్పీ జి రవి ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించడమైనది, తనిఖీలలో సరైన పత్రాలు లేకుండా ఉన్న 18 బైకులను, మూడు ఆటోలు, ఒక క్వాలిస్ వెహికల్ ను పట్టుబడి చేయడం జరిగింది, అనంతరం డిఎస్పి గారు ప్రజలతో మాట్లాడుతూ, అందరూ శాంతిభద్రతలను కాపాడాలని, రాబోయే ఎలక్షన్లలో ఏలాంటి అవాంఛనీయ జరగకుండా, ప్రశాంత వాతావరణంలోఎన్నికలు జరుపుకోవాలని, యువత చెడువ్యసనాలకు బానిస కాకుండా దూరంగా ఉండాలని, గంజాయి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలియజేసినారు, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకి పాల్పడినట్లైతే అట్టి వారి వివరాలను తెలపగలరని , గుర్తుతెలియని వ్యక్తులు మీ ప్రాంతంలో సంచరిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని మరియు కొత్త వ్యక్తులు మీ ప్రాంతంలో అద్దెకు ఉంటే అట్టి ఇంటి యజమానులు వారి గుర్తింపు కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేసినారు, ఇట్టి కార్డెన్ అండ్ సెర్చ్ లో నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి, తిరుమలగిరి ఎస్ఐ సత్యనారాయణ, అరవపల్లి ఎస్సై యాకుబ్, నాగారం ఎస్సై వెంక రెడ్డి, సిఐఎస్ఎఫ్ సిబ్బంది, నాగారం సర్కిల్ పోలీస్ సిబ్బంది సుమారు 40 మంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
01-05-2024


# అంగరంగ వైభోగంగా శ్రీ రేణుకఎల్లమ్మ కల్యాణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ఎల్లమ్మ కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గత ఐదు రోజులుగా ఎల్లమ్మ కల్యాణోత్సవ కార్యక్రమంలో బాగంగా స్తానిక గౌడ కులస్తులు వివిద కార్యక్రమాలు నిర్వహించి మంగళవారం ఆలయంలో అంగరంగ వైభోవంగా ఎల్లమ్మ కల్యాణోత్సవాన్ని నిర్వహించారు.ఇందులో బాగంగా సోమవారం రాత్రి కాటమయ్య బోనం సమర్పణ, గంగబోనం సమర్పణ, చెరువులో తెప్రతీయడం,పుట్టదరి పోయడం, ఏడంత్రాల బోనం సమర్పణ ఎరుకల బుట్టి సమర్పణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామున ఎల్లమ్మ తల్లికి గౌడ కులస్తులు బోనాలు సమర్పిచారు.సాంప్రదాయం ప్రకారం ఐరేండుల,మంగలపూత్రం ఎదుర్కోలు, నాగవెల్లి, ఒడి బియ్యంవంటి కార్యక్రమాలు నిర్వహించారు. కౌండిన్య గౌడ సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమాలను గౌడ కులస్తుల అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. గ్రామంలో ఎల్లమ్మ ఆలయం నిర్మించి ఏడాది పూర్తయిన సందర్బంగా ఈకార్యక్రమాలు నిర్వహించారు. ఎల్లమ్మ కల్యాణం సందర్బంగా పలువురు విఐపిలు ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు, మాజీ ఎంఎల్సి విజీగౌడ్, దర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్,ఎడపల్లి ఎంపిపి కొండెంగల శ్రీనివాస్, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, తాజామాజీ



సర్పంచ్ ఆకుల మాదవీ శ్రీనివాస్,తదితరులు ఎల్లమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన ప్రముఖులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మాణించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆర్ ఎల్లా గౌడ్, నటరాజ్ గౌడ్, మల్లాగౌడ్, శేఖర్ గౌడ్, రవిగౌడ్,నాగాగౌడ్,అశోక్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, నర్సాగౌడ్,రమణ గౌడ్, స్వామిగౌడ్, సతీష్ గౌడ్, భూమాగౌడ్, రవిందర్ గౌడ్, ఉండి నాగేందర్,తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి పదవ తరగతి ఫలితాల్లో 97.2% ఉత్తీర్ణత

### మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

పదవ తరగతి ఫలితాల్లో తుంగతుర్తి మండలంలో 97.2% ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని 17 ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 514 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 500 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే సూర్యాపేట జిల్లా ఆరవ స్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు, మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఏ సాయికుమార్, రామావత్ చంటి పది జీపీఏ సాధించారని తెలిపార, వెంపటి పాఠశాలకు చెందిన గుండె గాని ఉదయిని 9.8. మేరీ మదర్ పాఠశాలకు చెందిన గుండ గాని సాత్విక్ 9.8 ఆర్ పి ఆర్ పి పాఠశాలలకు చెందిన ఆరుగురు విద్యార్థులు 9.7 మైనార్టీ పాఠశాలకు చెందిన ఒక విద్యార్థి 9.7 జిపిఎస్ సాధించారని తెలిపారు,అదేవిధంగా శ్రీ విద్యా భారతి పాఠశాలకు చెందిన ఎల్ గీతిక 9.5 రామడుగు శ్రీ నిషిత 9.3 శీలం ప్రసన్న 9.2 జిపిఎస్ సాధించారని తెలిపారు మొత్తం 17 పాఠశాలలో 11 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించారాని తెలిపారు, ఈ మేరకు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## చిన్న గూడూరు కస్తూర్బా విద్యార్థిని 9.7 మార్కులతో ఉత్తీర్ణురాలు



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

చిన్న గూడూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న కంచన పెల్లి శృతి 9.7 మార్కులతో ఉత్తీర్ణురాలైనారు. జిల్లావ్యాప్తంగా ఉన్న కస్తూర్బా స్కూల్లో చిన్న గూడూర్ కస్తూర్బా స్కూల్ విద్యార్థిని టాప్ లో ఉత్తీర్ణురాలైందని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ లలిత లీల మేడం తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు.

## అందరూ సమన్వయంతో పనిచేసి కడియం కావ్యను గెలిపించాలి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



బూత్ ఇన్చార్జిలు ,కన్వీనర్లు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అధ్యక్షతన మంగళవారం ఐనవోలు మండల పరిధిలోని బూత్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, ముఖ్య నాయకులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ... కొత్త, పాత అనే బేషజాలు లేకుండా అందరూ కలిసి కట్టుగా పనిచేసి, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ప్రచార కమిటీ, సోషల్ మీడియా, మీడియా కమిటీలను ఏర్పాటు చేసుకోని మ్యానిఫెస్టోలోని 5న్యాయ సూత్రాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాలన్నారు. దళితులు, మైనారిటీ ఓట్లను మనకు అనుకూలంగా మలచుకోవాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ బలం రోజురోజుకు పుంచుకుంటుందన్నారు. ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ఐనవోలు మండల కేంద్రంలోని ఐనవోలు మల్లికార్జున స్వామి దేవాలయంలో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజుతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, పార్లమెంట్ కోఆర్డినేటర్ కుందూరు వెంకట్ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మానిశేఖర్ రావు, ఎంపిపి మారినేని మధుమతి, డాక్టర్ పులి అనిల్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగేళ్లపల్లి తిరుపతి, అబ్బిడి రాజిరెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో జైతపూర్ సెక్రెటరీ మృతి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జైతపూర్ గ్రామంలో గ్రామ సెక్రెటరీ గా పనిచేస్తున్న శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందారు. శ్రీనివాస్ గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయలై చికిత్స పొంది నయమైన తర్వాత ఆయనను ఎంపీడీఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో మంగళవారం ఉదయం కడుపునొప్పి రావడంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు శ్రీనివాస్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు సెక్రెటరీ శ్రీనివాస్ స్వస్థలం రుద్రూర్ మండలం అంబం గ్రామానికి చెందినవాడు. నేడు అంబం గ్రామంలో సెక్రటరీ శ్రీనివాస్ అంత్యక్రియలు జరగనున్నట్లు ఎడపల్లి మండల సెక్రటరీ ల సంఘ నాయకులు తెలిపారు.

## నేడు కెసిఆర్ రోడ్ షో విజయవంతం చేయండి

### పార్లమెంట్ ఎన్నికల్లో మాలోత్ కవితను భారీ మెజారిటీతో గెలిపించాలి

### ఓయూ జెఎసి నాయకుడు ఆంగోత్ బాలకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కెసిఆర్ మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వస్తున్నారని ఆ యొక్క రోడ్ షో ను విజయవంతం చేయాలని ఓయూ జేఏసీ నాయకుడు ఆంగోతు బాలకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బాలకృష్ణ మాట్లాడుతూ..... బడుగు బలహీన వర్గాల కోసం పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మాలోతు కవితలు ఎంపీగా గెలిపించాలని కోరారు. చుట్టపు చుట్టరికంగా వచ్చే బలరాం నాయక్ తగిన బుద్ధి చెప్పాలని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుంటే ఆంధ్రాలో కల్పిస్తామని చెప్పిన బలరాం నాయక్ ను ఇంటికి సాగనంపాలని కోరారు. మాలోతు కవిత నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటారని అలాంటి వ్యక్తికి గెలిపించడం ప్రజల బాధ్యత అని గుర్తు చేశారు. ఎన్నో దొంగ హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని వచ్చిన ఐదు నెలలకే పాలన అర్థమయిందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని, రైతులను నీళ్లు ఇవ్వడంలో ఫెయిల్ అయిందని విమర్శించారు. రేపు జిల్లా కేంద్రంలో జరిగే రోడ్ షో ను విద్యార్థులు కార్మికులు రైతులు పార్టీ కార్యకర్తలు అందరూ కదిలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పదవ తరగతి ఫలితాలలో విజయం సాధించిన జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



పోచంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి ఫలితాల్లో 2024 సంవత్సర పరీక్షల్లో 42 విద్యార్థులు హాజరు కాగా 40 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఫలితాల్లో ప్రతిభను చాటినట్లుగా పాఠశాల ఉపాధ్యాయురాలు ఉ త్తీర్ణులైనట్లుగా తెలిపినారు 2024 సంవత్సరంలోనూ ప్రతిభ చాటిన యూ స్ర ఖాన్10/10 సూపియాన్ ఖాన్ 9.8 పుట్ట శ్రీక 9.7 జర్మిన్ కౌసర్ 9.7 మార్కులు సాధించినట్లుగా పాఠశాల ఉపాధ్యాయులు తెలిపినారు.

## పదవతరగతి ఫలితాల్లో ఎడపల్లి మండలంలో 97.02 ఉత్తీర్ణత..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో ఇటీవల నిర్వహించిన పదవ తరగతి పరీక్షల్లో గురుకుల పాఠశాల విద్యార్దినిలు తమ ప్రతిభను చాటుకున్నారు. పదవతరగతి ఫలితాల్లో ఎడపల్లి మండలంలో 97.02 ఉత్తీర్ణత సాధించారు. గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్దినిలు రమ్య, నీతిష అనే విద్యార్దినిలు పదికి పది గ్రేడు పాయింట్లు సాదించి మండల టాపర్లుగా నిలిచారు. పది గ్రేడ్ పాయింట్లు సాదించిన విద్యార్దినులను పాఠశాల ప్రిన్సిపాల్ సుహాసినిరెడ్డి,అద్యాపక బృందం ఘనంగా సన్మానించారు.ఈపాఠశాలలో 70మంది విద్యార్దులు పరీక్షలు రాయగా 70మంది విద్యార్దినిలు ఉత్తిర్ణత సాదించారు.మండలంలోని మహత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో వేముల అభ్యదయ్ అనే విద్యార్ది పదికి పది గ్రేడ్ పాయింట్లు సాదించారు.మండలంలో 7ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నూటికి నూరు శాతం ఉత్తిర్ణత సాదించారు.

## పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:









పదో తరగతి ఫలితాల్లో హన్మకొండ జిల్లా ఐనవోలు మండలంలోని మహత్మ జ్యోతి రావు పూలే పాఠశాల విద్యార్థులు నాల్గోసారి వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాల నుంచి 70 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 70 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రచారి తెలిపారు. 70 మంది విద్యార్థులలో శ్రీతేజ 10/10, శ్రీవాత్సవ, జయంత్, అజయ్ 9.8 జీపీఏ సాధించారన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణతకు కృషిచేసిన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ అభినందించారు.

## రాజ్యాంగాన్ని కదిలించే శక్తి ఎవరికీ లేదు

మొదటి పేజీ తరువాయి)..

రాజ్యాంగానికి వ్యతిరేకమే అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ డబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట పంచసూత్రాలతో పాలన చేస్తుందని వెల్లడించారు. పదేళ్లలో దేశమెంత అభివృద్ధి చెందిందో అంతా చూశారన్నారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి ఏ స్థాయిలో ఉందో అందరూ చూశారన్నారు. ప్రపంచమంతా అభివృద్ధి చెందుతుంటే భారత్‌ను కాంగ్రెస్ అవినీతి ఊబిలోకి నెట్టి వేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నచోట పంచ సూత్రాలతో పాలన చేస్తుందని వెల్లడించారు. కాంగ్రెస్ పంచ సూత్రాలు అంటే అవినీతి, అబద్ధాలు, ఓటు బ్యాంకు రాజకీయాలు, మాఫియా, కుటుంబ రాజకీయాలు అని ఎద్దేవా చేశారు. దేశంలో మళ్లీ పాతరోజులు తీసుకురావాలని కాంగ్రెస్ చూస్తోందని విమర్శించారు. ఈ పంచసూత్రాల పాలన ప్రజలకు అర్థమైందని వారి మాయలో ప్రజలు పడొద్దని హెచ్చరించారు. ఓటమి నైరాశ్యంలో కాంగ్రెస్ నేతలు దిగజారు తున్నారని విమర్శలు చేశారు. తెలంగాణ సమాజాన్ని విచ్ఛిన్నం చేయుటకు కాంగ్రెస్ యత్నం అలాంటి వారి ఆటలు సాగనివ్వం : గల్లీ గల్లీలో కాంగ్రెస్ చేస్తున పాపాలను కార్యకర్తలకు వివరించి మూడవసారి బిజెపిని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావాలని కార్యకర్తలను కోరారు. రాజ్యాంగం రచించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంలో రాజ్యాంగంపై రాజ్యవంశీయులైన రాహుల్‌గాంధీ కుటుంబం చేసిన పాపాలను ఎండగట్టంతో పాటు వారి బాగోతాలు బయటపెడతామని హెచ్చరించారు. ఫేక్ వీడియోలు సృష్టించి ప్రజల్లో ఆందోళన కలిగిస్తూ తెలంగాణ సమాజాన్ని విచ్ఛిన్నం చేయుటకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని, అలాంటి వారి ఆటలు సాగినవ్వమన్నారు. పేదవారి సంక్షేమమే బిజెపి సంకల్పమని తెలంగాణ ప్రజల్లో బిజెపిపై అత్యంత విశ్వాసం కనబరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాలుగు వందేభారత ఎక్స్‌ప్రెస్ లతో పాటు 40 రైల్వేస్టేషన్లు ఇచ్చామని గుర్తు చేస్తూ రాష్ట్రంలో ఎన్నో జాతీయ రహదారులు వేసి రవాణా సౌకర్యం అన్ని రంగాలలో రాష్ట్రానికి సముచిత న్యాయం చేశామన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్‌క్ష పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు, కామారెడ్డి ఎంఎల్ఏ వెంకటరమణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, మహిళా మోర్చా, యువ వార్చా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో పాటు తదితరులు పాల్గన్నారు.

## కొత్త జిల్లాల రద్దుకు కుట్ర

మొదటి పేజీ తరువాయి)..

అందించానని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే ఏ జిల్లాకు ఇవ్వని విధంగా కొత్తగూడెం జిల్లాలో లక్షా 55 వేల గిరిజనులకు పోడు పట్టాలను అందించడమే కాకుండా వారందరికీ రైతుబంధు పథకం, రైతుబీమా పథకాలను అమలు చేయించానని వివరించారు. గిరిజన, దళిత, మైనార్టీలకు ప్రత్యేకంగా గురుకులాలను ఏర్పాటు చేయించానని, బిసి, ఎస్‌సిలకు మొత్తం 1100 గురుకులాలను ఏర్పాటు చేయగా ఆయా గురుకులాల నుంచి ఐఐటి, ఐఎంఎంలలో ఎంతోమంది విద్యార్థులు సీట్లను సంపాదించారని అన్నారు. దళితలకు, గిరిజనులకు 20 లక్షల ఓవర్‌సీస్ స్కాలర్ షిప్‌లను, ఫీజు రీయింబర్స్ మెంట్ ఇచ్చామని, ఇప్పుడున్న ప్రభుత్వం ఏంచేస్తోందని ప్రశ్నించారు. 75 ఏళ్ళ స్వాతంత్ర్య చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా గిరిజనులకోసం బంజారా భవనాన్ని నిర్మించి ఇచ్చామన్నారు. చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కట్ కలిసిందని విమర్శించారు. ఈ బస్సుయాత్రలో ఖమ్మం, మహబుబ్ బాద్ ఎంపి అభ్యర్థులు నామా నాగేశ్వర్ రావు, మాలోతు కవిత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, జనగాం ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడి, ఎంఎల్‌సి దేశపతి శ్రీనివాస్, తాతా మధు, మాజీ ఎంఎల్‌సిలు రేగా కాంతారావు, సండ్ర వెంకటవీరయ్య, మెచ్చా నాగేశ్వర్ రావు, జెడ్‌పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, వనమా రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థుల హవా...

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో విద్యార్థులు ప్రతిభ చాటారు. మండలంలో 15 హై స్కూల్లలో 450 మంది విద్యార్థుల కు గాను 381 మంది ఉత్తీర్ణులయ్యారు. సాంఘిక సంక్షేమ గురుకుల (బాలికల) పాఠశాల విద్యార్థిని జే.ఆద్య 9.5 జీపీఏ సాధించి మొదటి స్థానంలో నిలిచినట్లు స్థానిక ఎంఈఓ నోముల రంగయ్య తెలిపారు. కొండూరు హై స్కూల్ విద్యార్థిని శృతి 9.3 జీపీఏ, రాయపర్తి హై స్కూల్ స్టూడెంట్ శ్రాయన్ 9.2 జీపీఏ సాధించారు.

## మోడీ తెలంగాణకిచ్చింది గాడిదగుడ్డే

మొదటి పేజీ తరువాయి)..

భూములు మింగిన అనకొండ ఆరూరి రమేష్‌ను ఓడించి కడియం కావ్య ను అధిక మెజార్టీతో గెలిపించాలని, రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏండ్లలో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని, అప్పుల కుప్పగా మార్చిందని, యువతను నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. అమిత్‌షాను కేసీఆర్ ఆవహించినట్టున్నారని, అందుకే గాంధీభవన్‌కు ఢిల్లీ పోలీసులను పంపిస్తున్నారని అన్నారు. తనను అరెస్టు చేయడానికి ఢిల్లీ పోలీసులు వచ్చినా, సరిహద్దులో ఉన్న సైనికులు వచ్చినా భయపడేది లేదన్నారు. హామీల గురించే అడుగుతుంటే అక్ర మంగా కేసులు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. గుజరాత్ పెత్తనానికి, తెలంగాణ పౌరుషానికి మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. పదేండ్లు ఏమీ చేయని కేసీఆర్‌కు కాంగ్రెస్‌ను ప్రశ్నించే హక్కు లేదని బడంగ్‌పేటలో అన్నారు. కేసీఆర్ మళ్లీ సీఎం కాలేదన్నారు. షెడ్డుకు పోయిన కారు ఇక రాదన్నారు.

## పదిలో పాస్..

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుస్సాపూర్ పదవ తరగతి 2024 సంవత్సరంలో 100% గత ఆరు సంవత్సరాలు నుండి పాఠశాల విద్యార్థులు విజయ0 సాధించినట్లుగా పాఠశాల ఉ పాధ్యాయులు జీ రమేష్ తెలిపినారు

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066